జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | బుధవారం 29 ఏప్రిల్ 2026 | సంపుటి : 16 | సంచిక : 305 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528



# కనకమామిడి గ్రామంలో అక్రమ మైనింగ్‌పై పేదల ఆందోళన

ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్లనే పూడ్చేస్తున్నారంటూ పేదల ఆవేదన

నేషనల్ హైవే పనుల పేరుతో అడ్డగోలుగా తవ్వకాలు జరుగుతున్నాయంటూ ఆరోపణలు

1998లో ఇచ్చిన గృహ స్థలాలు మైనింగ్ బారిన పడుతున్నాయంటూ గ్రామస్తుల గోడు

అభివృద్ధి కావాలి కానీ పేదల బతుకులు నాశనం చేయొద్దంటున్న నిరుపేదలు

అక్రమ మైనింగ్‌ను వెంటనే నిలిపివేయాలని తహసీల్దార్‌కు వినతి

మాకు డబ్బు లేదు సర్... కానీ మా పిల్లలకు ఇల్లు కావాలని వేడుకుంటున్న గ్రామస్తులు

**మొయినాబాద్ : మే 29 (ప్రజా జ్యోతి)**

మొయినాబాద్ మండలంలోని కనకమామిడి గ్రామంలో ప్రభుత్వం పేదలకు కేటాయించిన గృహ స్థలాల్లో అక్రమ మైనింగ్ జరుగుతోందంటూ గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "నేషనల్ హైవే పనులు" పేరుతో భారీ స్థాయిలో తవ్వకాలు నిర్వహిస్తూ గ్రామాన్నే సమాధి చేస్తున్నారని నిరుపేద కుటుంబాలు ఆరోపించాయి. ఈ మేరకు గ్రామ ప్రజలు శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించి తమ గోడును వెల్లగక్కారు.

గ్రామస్తుల వివరాల ప్రకారం 1998లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సర్వే నంబర్ 51/1లో సుమారు 300 మంది పేదలకు ఒక్కొక్కరికి 110 గజాల చొప్పున గృహ స్థల పట్టాలు మంజూరు చేశారు. ఎన్నో ఏళ్లుగా ఆ స్థలాలను తమ భవిష్యత్తు ఆశగా చూసుకుంటూ వచ్చిన పేద కుటుంబాలు ప్రస్తుతం మైనింగ్ కారణంగా ఆ భూములు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి ఈ లే అవుట్‌లో పేదల ఇండ్ల నిర్మాణానికి శిలాఫలకం ఏర్పాటు చేసి అధికారిక గుర్తింపు ఇచ్చారని గ్రామ ప్రజలు గుర్తు చేశారు. ఇప్పటికీ అక్కడ ప్లాట్ల సరిహద్దు రాళ్లు, అంతర్గత రోడ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. అయినప్పటికీ ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వకాలు కొనసాగిస్తున్నారని ఆరోపించారు.

పగలు రాత్రి తేడా లేకుండా జేసీబీలు, భారీ లారీలతో తవ్వకాలు జరుగుతున్నాయని గ్రామస్తులు వాపోయారు. మైనింగ్ కారణంగా ప్లాట్ల ఆకారాలు చెదిరిపోతుండటంతో పాటు భవిష్యత్తులో అక్కడ ఇళ్లు నిర్మించుకునే అవకాశం కూడా కోల్పోతున్నామని తెలిపారు. అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, కానీ పేదల జీవనాధారాన్ని ధ్వంసం చేస్తూ పనులు చేయడం అన్యాయమని అన్నారు.

గ్రామ ప్రజలు అధికారులను మూడు ప్రధాన డిమాండ్లు చేశారు. అక్రమ మైనింగ్‌ను వెంటనే నిలిపివేయాలని, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్లను రక్షించాలని కోరారు. "మాకు డబ్బు లేదు సర్... కానీ మా పిల్లలకు ఒక ఇల్లు ఉండాలనే ఆశ ఉంది. ఆ ఆశను కాపాడండి" అంటూ గ్రామ మహిళలు, వృద్ధులు కన్నీటి పర్యంతమయ్యారు.

ఈ ఘటనపై అధికారులు ఎలా స్పందిస్తారోనని గ్రామ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# ఎంఎంసిలో నీటి నిల్వలు లేకుండా చర్యలు

మూసీ నదిలో లార్వా సాంద్రత సున్నగా నమోదు

ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి



**ఉప్పల్, మే 29, ప్రజా జ్యోతి :** వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలని మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్.వినయ్ కృష్ణా రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజున నాగోల్, నేతాజీ నగర్, శృంగేరి కాలనీ, ఈస్ట్ యాదవ్ నగర్ ప్రాంతాల్లో అధికారులు, సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నాగోల్ బ్రిడ్జి సమీపంలోని మూసీ నదిని పరిశీలించిన కమిషనర్ నదిలో లార్వా సాంద్రతను తనిఖీ చేయగా సున్నాగా నమోదైనట్లు తెలిపారు. దోమల నివారణ చర్యలను సమర్థవంతంగా అమలు చేస్తున్న సిబ్బందిని అభినందించారు. అనంతరం ఈస్ట్ యాదవ్ నగర్‌లోని వరద నీటి కాలువలను పరిశీలించి, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. శృంగేరి కాలనీలో తొలగించిన జీవీపీ ప్రాంతాన్ని కమిషనర్ సందర్శించి ఆక్రమణలను పూర్తిగా తొలగించి ప్రాంతాన్ని శుభ్రంగా నిర్వహించిన సిబ్బంది పనితీరును ప్రశంసించారు. నేతాజీ నగర్‌లోని సైతం వరద నీటి కాలువలను పరిశీలించిన కమిషనర్ రహదారి పక్కన పేరుకుపోయిన మురుగు చెత్తను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య చర్యలను మరింత వేగవంతం చేయాలని సూచించారు.




# మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

కంటోన్మెంట్‌లో రూ. 2.07 కోట్ల రుణ చెక్కుల పంపిణీ

ఆడబిడ్డలకు చీరెల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం

మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

సీఎం రేవంత్ రెడ్డి విజన్‌ను కంటోన్మెంట్‌లో అమలు చేస్తున్నాం : ఎమ్మెల్యే శ్రీగణేష్




**బోయిన్ పల్లి, మే 29. (ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికతో అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. శుక్రవారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వ సహకారంతో బ్యాంకుల ద్వారా మంజూరైన రూ. 2 కోట్ల 7 లక్షల 50 వేల విలువైన రుణ చెక్కులను ఎమ్మెల్యే శ్రీగణేష్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆడబిడ్డలకు చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్న సీఎం రేవంత్ రెడ్డి మహా సంకల్పానికి కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. మహిళలకు అందిస్తున్న రుణాలు అప్పులు కాదని, వారి ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం అందిస్తున్న పెట్టుబడులని పేర్కొన్నారు. ఈ నిధులను కుటుంబ అవసరాలకు కాకుండా వ్యాపారాభివృద్ధికి వినియోగించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. సహాయం తీసుకునే స్థాయి నుంచి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి మహిళలు ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళలను విజయవంతమైన వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా సూపర్ బజార్లు, బస్సులు, పెట్రోల్ బంకులు, గోదాములు, క్యాంటీన్ల నిర్వహణ వంటి రంగాల్లో అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అనంతరం చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, ఇది కేవలం వస్త్రాల పంపిణీ కాదని, తెలంగాణ ఆడబిడ్డల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న గౌరవం, ప్రేమ, అభిమానం ప్రతిబింబమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రతి సంక్షేమ పథకం పారదర్శకంగా అమలవుతోందని, ప్రతి రూపాయి నేరుగా లబ్ధిదారులకే చేరుతోందని పేర్కొన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి ఆర్థికంగా ఎదిగిన మహిళలను తయారు చేసి సీఎం ముందు నిలబెట్టే బాధ్యత తమదని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి ప్రకాష్, బ్యాంకు అధికారులు ప్రదీప్, నర్సింహమూర్తి, ఆర్పీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, జంపన ప్రతాప్, ముప్పిడి మధుకర్, బద్దం బలవంత్ రెడ్డి, సరిత కార్యకర్తలు పాల్గొన్నారు.

## వి-గార్డ్ సీఎస్ఆర్‌తో సామాజిక సాధికారత



**హైదరాబాద్, మే 29 (ప్రజా జ్యోతి) :** వీ-గార్డ్ ఇండస్ట్రీస్ తెలంగాణలో విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్య రంగాల్లో సీఎస్ఆర్ కార్యక్రమాలను విస్తరించినట్లు వి-గార్డ్ ఫౌండేషన్ డైరెక్టర్ రీనా మిథున్ చిట్టిలపిల్లి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'నవదర్శన్' ప్రాజెక్టు ద్వారా ఐదు జిల్లాల్లోని 10 ప్రత్యేక పాఠశాలల్లో 958 మంది ప్రత్యేక అవసరాల పిల్లలకు సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లోని సురారం పాఠశాలలో కొత్త తరగతి గదులు నిర్మించి 55 మంది విద్యార్థులకు లాభం చేకూర్చినట్లు పేర్కొన్నారు. చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో ఈఎస్ఐ డిస్పెన్సరీ నిర్మాణానికి సహకరించడం ద్వారా 10 వేల మందికి పైగా ప్రజలకు ఆరోగ్య సేవలు అందనున్నాయని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా 11 రాష్ట్రాల్లో 56 సీఎస్ఆర్ ప్రాజెక్టులు అమలు చేసి రూ.7.13 కోట్ల పెట్టుబడితో 78 వేల మందికి ప్రయోజనం కల్పించినట్లు తెలిపారు.

## సొంత నిధులతో విద్యుత్ తీగల మార్పు

- ఇచ్చిన హామీని నెరవేర్చిన కౌన్సిలర్ వేణు గౌడ్





**మేడ్చల్, మే 29 (ప్రజాజ్యోతి):** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని కౌన్సిలర్ నాతి వేణుగోపాల్ గౌడ్ నెరవేర్చడం పట్ల 15వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధి 15 వ వార్డు బర్మాజిగూడ గ్రామంలో 11 కె.వి విద్యుత్ తీగల మార్పును కౌన్సిలర్ నాతి వేణుగోపాల్ గౌడ్ తన సొంత నిధులతో శుక్రవారం విద్యుత్ సిబ్బంది సహకారంతో చేయించారు. గతంలో సదరు 11 కె.వి విద్యుత్ తీగల వలన వార్డు ప్రజలు పడిన సమస్యలకు పరిష్కారం దొరికినందున స్థానిక ప్రజలు కౌన్సిలర్ నాతి వేణుగోపాల్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వేణు గౌడ్ మాట్లాడుతూ.. వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూనే వారి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ప్రజలకు తెలిపారు. వార్డు పరిధిలో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారం దిశగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు శ్రీధర్, బట్టు మధు, సత్యనారాయణ, బట్టు బిక్షపతి, శంకర్, శివకుమార్, నర్సింగ్ రావు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలి..: ఆకుల సతీష్



**కుత్బుల్లాపూర్ మే 29(ప్రజా జ్యోతి ):** నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి గ్రామంలోని సాయి నగర్‌లో గత పది రోజులుగా సంపు మోటర్ రిపేరింగ్ చేయించకపోవడంతో కాలనీ ప్రజలకు మంచినీటి సరఫరా నిలిచిపోయిన సమస్యను స్థానిక ప్రజలు మా దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ప్రగతి నగర్ మేనేజర్ మరియు రిపేరింగ్‌కు వెళ్లిన మోటార్లను తక్షణమే మరమ్మతులు చేయించి ప్రజలకు తాగునీరు అందించాల్సిన అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశాం.దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి, జీఎం మరియు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను ఈరోజే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఒకవేళ సమస్య పూర్తిగా పరిష్కారం కాకపోతే, ఆదివారం వాటర్ వర్క్స్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్ల రాజు, శ్రీనివాస్ చారి, రవీంద్ర చారి, రఘునాథ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎంఈఓ ను కలిసిన ఉప్పల్ బీజేపీ సీనియర్ నాయకులు



**ఉప్పల్, మే 29, ప్రజా జ్యోతి :**ఉప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు సౌకర్యాలు పాఠశాలలు స్టార్ట్ అవుతున్నాయి కాబట్టి విద్యార్థులకు యూనిఫార్మ్ బుక్స్ సమయానికి అందించాలి అని కోరడం జరిగింది. ప్రయివేట్ పాఠశాల యాజమాన్యంలు తక్కువ ఫీజులు వసూలు చేయాలి అని విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని అన్నివిధాలుగా విద్యార్థుల తల్లిదండ్రులకు సహకరించాలి అని ఎం ఈ ఓ రామారావు నాయక్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఉప్పల్ బిజెపి నాయకులు మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్ రావుల బాలకృష్ణ గౌడ్,రెడ్డిగారి దేవేందర్ రెడ్డి,సింగారం కార్తీక్, బోరంపేట మురళి క్రిష్ణ,మామిళ్ల హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆహారపు అలవాట్లు పౌష్టికాహారంపై ఆశీర్వాద్ హ్యాపీ నివేదిక




**హైదరాబాద్, మే 29 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ జీర్ణ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా 'ఆశీర్వాద్ హ్యాపీ టమ్మీ' భారత దేశంలోని జీర్ణ ఆరోగ్య ల్యాండ్‌స్కేప్‌పై తన తాజా పరిశోధనలను విడుదల చేసినట్లు ఐటీసీ స్టేపుల్స్ బిజినెస్ యూనిట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అనూజ్ రష్టగి శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ తాజా నివేదికలో భారతీయుల్లో ఫైబర్ తీసుకునే అలవాట్లలో పెద్ద లోపం ఉన్నట్లు వెల్లడైందని తెలిపారు. 6.5 లక్షల మంది పాల్గొన్న ఈ అధ్యయనం ప్రకారం, 10 మందిలో 7 మంది రోజువారీ అవసరమైన ఫైబర్‌ను తీసుకోవడం లేదని తెలిపిందని చెప్పారు. మహిళల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా కనిపించిందని పేర్కొన్నారు. ఈ నివేదిక ప్రకారం, ప్రతి 4 మందిలో కేవలం ఒకరే రోజూ మల్టీ గ్రెయిన్ ఆహారం తీసుకుంటుండగా, దాదాపు 40 శాతం మంది పండ్లు అరుదుగానే తింటున్నారని తెలిపారు. అలాగే, 60 శాతం మంది శారీరక వ్యాయామం చేయకపోవడం, తగినంత నీరు తాగకపోవడం, నిద్రలేమి, ఒత్తిడి వంటి కారణాలు కూడా జీర్ణ ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయని వెల్లడించారు. ఫైబర్ వినియోగంపై ప్రజల్లో మరింత అవగాహన అవసరమని, ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలతో మంచి మార్పు సాధ్యమవుతుందని తెలిపారు.

# చేయూత యాప్‌లో లబ్ధిదారుల వివరాల నమోదు

- కూకట్‌పల్లి వార్డు కార్యాలయంలో కొనసాగుతున్న ప్రత్యేక ప్రక్రియ
- వృద్ధాప్య, వితంతువు, దివ్యాంగుల పెన్షన్ లబ్ధిదారులకు కీలక సూచనలు



**కూకట్‌పల్లి, మే 29 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతను మరింత పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "చేయూత" యాప్‌లో లబ్ధిదారుల వివరాల నమోదు కార్యక్రమం కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో వేగంగా కొనసాగుతోంది. కూకట్‌పల్లి వార్డు కార్యాలయంలో నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక ప్రక్రియలో వృద్ధాప్య, వితంతువు, దివ్యాంగుల పెన్షన్ పొందుతున్న లబ్ధిదారుల వివరాలను నమోదు చేస్తున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుడి వివరాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ రూపంలో నమోదు చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా లబ్ధిదారుల ముఖ గుర్తింపు (ఫేస్ రికగ్నిషన్) ఫోటోలు సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో పెన్షన్ పంపిణీ ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు, అర్హులకే సంక్షేమ ఫలాలు చేరేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ నమోదు ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. సంబంధిత లబ్ధిదారులు తప్పనిసరిగా వార్డు కార్యాలయానికి హాజరై తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. అవసరమైన గుర్తింపు పత్రాలు వెంట తీసుకురావాలని కూడా తెలిపారు.

ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కూకట్‌పల్లి సర్కిల్ కమ్యూనిటీ ఆర్గనైజర్ వి.ఆర్.కె పాప గౌడ్, రిసెర్స్ పర్సన్ జానకి తదితరులు పాల్గొని నమోదు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.

# విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్‌కు ఘన నివాళి

- ఫిలింనగర్ క్లబ్‌లో అంగరంగ వైభవంగా "ఎన్టీఆర్ లెజెండరీ అవార్డ్స్" ప్రధానోత్సవం
- సినీ రంగ మహనీయులకు బండి రమేష్ చేతుల మీదుగా అవార్డుల ప్రదానం
- కళామతల్లి ముద్దుబిడ్డలను సత్కరించడం ఆనందంగా ఉంది...బండి రమేష్



**కూకట్ పల్లి, మే 29 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్‌లో సినీ కళాకారుల సందడితో ఫిలింనగర్ క్లబ్ కళకళలాడింది. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు జ్ఞాపకార్థం నిర్వహించిన "ఎన్టీఆర్ లెజెండరీ అవార్డ్స్" ప్రధానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగు సినీ, సాంస్కృతిక రంగ ప్రముఖులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సినీ రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన పలువురు కళాకారులు, సినీ ప్రముఖులకు "ఎన్టీఆర్ లెగసీ అవార్డ్స్"ను బండి రమేష్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, తెలుగు సినీ చరిత్రలో ఎన్టీఆర్ ఒక యుగప్రవర్తకుడని కొనియాడారు. నటుడిగా, నాయకుడిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. సినీ కళాకారులు సమాజానికి స్ఫూర్తినిచ్చే వారని, అవార్డులు అందుకున్న వారు కళామతల్లి ముద్దుబిడ్డలని అభినందించారు. కార్యక్రమంలో సినీ, రాజకీయ, సాంస్కృతిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. సభ అంతా ఎన్టీఆర్ జయజయధ్వానాలతో మారుమోగగా, అవార్డు గ్రహీతల సత్కారాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# దూలపల్లి శ్రీ చైతన్య స్కూల్ తరలింపు నిలిపివేయండి...

### మండల విద్యాశాఖ అధికారికి తల్లిదండ్రుల వినతి





**కుత్బుల్లాపూర్ మే 29 (ప్రజా జ్యోతి ):** తల్లిదండ్రులను విద్యార్థులు మోసం చేస్తూ గుట్టు చప్పుడు కాకుండా శ్రీ చైతన్య స్కూల్ దూలపల్లి బిచాన ఎత్తేసింది. విద్యార్థులకు తల్లిదండ్రులకు చెప్పకుండా స్కూల్ క్లోజ్ చేశారు. విద్యాశాఖకు క్లోజింగ్ లెటర్ ఇవ్వకుండా శ్రీ చైతన్య యాజమాన్యం షిఫ్టింగ్ చేస్తుందని తల్లిదండ్రులు తెలిపారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం దూలపల్లి శ్రీ చైతన్య తల్లిదండ్రులను విద్యార్థులను మోసం చేశారంటూ మండల విద్యాధికారిని కృష్ణను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ విద్యా సంవత్సరం స్కూల్ పుస్తకాలు, ఫీజులు కట్టించుకొని ఎలాంటి సమాచారం లేకుండా స్కూల్ తరలించేందుకు యాజమాన్యం పూనుకుందని విద్యాశాఖ అధికారి వివరించారు. ఇట్టి స్కూల్ తరలింపును నిలిపివేసి తమ పిల్లలకు న్యాయం చేయాలని బాధిత తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. తల్లిదండ్రులకు చెప్పకుండా స్కూల్ క్లోజ్ క్లోజ్ చేస్తూ విద్యాశాఖకు మూసివేతకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రాతపూర్వకంగా విద్యాశాఖకు సమాచారం ఇవ్వకుండా స్కూలు మూసి వేస్తున్నామని శ్రీ చైతన్య విద్యాసంస్థలకు చెందిన దూలపల్లి శ్రీ చైతన్య స్కూల్ మూసివేశారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు దుండిగల్ విద్యాధికారికి మొరపెట్టుకున్నారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ... ఫీజులు కట్టించుకున్నారు, బుక్స్ కొనిచ్చారు, తీరా చూస్తే బోర్డు శ్రీ చైతన్య యాజమాన్యం తిప్పేసింది. విద్యార్థులకు దగ్గర అయితుందనే ఉద్దేశంతో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకున్న తర్వాత అకస్మాత్తుగా ఈ విషయం బయటపడటంతో తల్లిదండ్రుల్లో విద్యార్థుల్లో ఆందోళన మొదలైంది.

**స్కూల్ తరలింపుకు అనుమతి లేదు-ఎంఈఓ కృష్ణ...**

దూలపల్లి లో నిర్వహిస్తున్న శ్రీ చైతన్య హై స్కూల్ తరలింపుకు ఎలాంటి అనుమతి ఇవ్వలేదని దుండిగల్ విద్యాశాఖ అధికారి కృష్ణ తెలిపారు. విద్యార్థులకు న్యాయం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యాశాఖకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న స్కూళ్లపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్కూలు తరలింపుపై అనుమతి లేకపోవడంతో యాజమాన్యం మూసివేతపై తమ దృష్టికి వచ్చిందని వివరించారు.

ఈ కార్యక్రమంలో దొడ్ల నాగరాజు, పోశెట్టి శ్రీనివాస్, రాజేందర్, వెంకట్ తల్లిదండ్రుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

- కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మే 29(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమింపబడిన నేపథ్యంలో హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకులు సన్నాహక సమావేశాన్ని స్థానిక హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన అంశాలకు సంబంధించి స్థానిక నాయకులకు పలు సలహాలు సూచనలు తెలియజేయడంతో పాటు గ్రామ కమిటీలు మరియు మండల కమిటీలు బలోపేతం చేయాలని అదేవిధంగా కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో చేపట్టబోయే సర్ (ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమం పై అవగాహన సదస్సు సైతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ఓట్ల తొలగింపు జరగకుండా చూడాలని నకిలీ ఓట్లను తొలగించే విధంగా బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని, అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులందరూ ఓటు హక్కును నమోదు చేసుకునే విధంగా కృషి చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి తెలియజేశారు..అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆరు గ్యారంటీలను ప్రజాక్షేత్రంలోకి బలంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రణవ్ మరియు మున్సిపల్ చైర్మన్ సుహాసిని, వైస్ చైర్మన్ అంజలి తో పాటు వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఐకెపి వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని నిరసన



**బషీరాబాద్ మే29 ప్రజా జ్యోతి :**బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాలలోని విధులు నిర్వహిస్తున్న గ్రామ సంఘాల వివో ఏలా తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. వివో ఏల రాష్ట్రల జేఏసీ పిలుపుమేరకు సుమారు 12 రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళన నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా మండల సమైక్య భవనం ముందు, ప్లేకార్డు పట్టుకొని మా సమస్యలు వెంటనే పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ఉద్యోగ భద్రతతో పాటు వేతనాలు సేవ పరిరక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ డిమాండ్లపై ప్రభుత్వము సానుకూలంగా స్పందించాలని వివోలు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వివోల మండల అధ్యక్షులు నర్సింలు గౌడ్, బుగ్గోజి, సాయిలు వెంకటేష్ రేణుక, కవిత చిత్ర రాధిక మౌనిక భాగ్యమ్మ జయమ్మ, వివిధ గ్రామాల నుంచి వచ్చిన వివోలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న కాలనీ -- సాయి సూర్య ఎన్‌క్లేవ్‌లో రూ.24 లక్షల రోడ్ల పనులకు శ్రీకారం

**– మైనంపల్లి హనుమంతరావు సహకారంతో అభివృద్ధి పనులు వేగవంతం -- కాలనీవాసుల హర్షం**

**అల్వాల్, మే 29(ప్రజా జ్యోతి):** మచ్చ బొల్లారం 190 డివిజన్ పరిధిలోని వెంకన్న కాలనీ మరియు సాయి సూర్య ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో రూ.24 లక్షల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు ఈరోజు ఘనంగా ప్రారంభోత్సవం నిర్వహించారు. స్థానిక ప్రజలకు ఎంతో అవసరమైన ఈ రహదారి పనులు పూర్తికావడంతో సాయి సూర్య ఎన్‌క్లేవ్‌లో సుమారు 2 కిలోమీటర్లకు పైగా ఉన్న అన్ని అంతర్గత రోడ్లు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందినట్లు స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రాంత ప్రజల సౌకర్యార్థం చేపడుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలకు అండగా నిలిచి, ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న తమ అభిమాన నాయకుడు శ్రీ మైనంపల్లి హనుమంతరావు కు కాలనీవాసులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఆయన చూపుతున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వెంకన్న కాలనీ మరియు సాయి సూర్య ఎన్‌క్లేవ్ ప్రాంతాల ప్రజలు, కాలనీ సంఘ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని





విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్, డివిజన్ 190 & 191 ఇన్‌చార్జ్ రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రాంత అభివృద్ధికి మరిన్ని పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. వెంకన్న కాలనీ నుంచి హాజరైన వారు సందీప్ రెడ్డి (ప్రెసిడెంట్), జయదేవ్, సంపత్ యాదవ్, ప్రవీణ్ కుమార్, మల్లారెడ్డి, రవీందర్, రాజేంద్ర, విజయేందర్ తదితరులు పాల్గొన్నారు. సాయి సూర్య ఎన్‌క్లేవ్ నుంచి హాజరైన వారు సురేందర్ రెడ్డి (ప్రెసిడెంట్), వి. భాస్కర్ రెడ్డి, ఎస్. వినయ్ రెడ్డి, సనా సురేందర్, యెల్లం, దుర్గారెడ్డి, రాజేందర్, యాదవ్, రాఘవేందర్ రెడ్డి, విజయ్, బస్లీద్, పద్మారెడ్డి, శ్రీ హరీష, అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, లడ్డా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సంపత్ యాదవ్, కొండల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, స్వామి డి, వెంకట్, రమేష్, నవీన్, ఆనంద్, రాజేందర్, రాము, బబ్లు, దేవా, సుదాకర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధి పనులకు మద్దతు తెలిపారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం తలవంచాలంటే వేలాదిగా తరలిరావాలి

**– సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా కలిసి పోరాడుదాం**

**– ఇములనర్వకు ఉద్యమాలు కొత్త కాదు**

**– చలో కలెక్టరేటుకు సన్నాహక సమావేశంలో డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ**

**కొత్తూర్ మే 29 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం తలవంచి డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను వెనక్కి తీసుకునేలా చేయాలంటే వేలాదిగా తరలి రావాలని డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ పిలుపునిచ్చారు.కొత్తూరు మండలంలోని ఇముల నర్వలో చలో కలెక్టరేట్ సన్నాహక సమావేశాన్ని కమిటీ అధ్యక్షుడు ఎమ్మెస్ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన





మాట్లాడుతూ..యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని రైతులు భూములు ఇచ్చారని చెప్పారు.అయితే పెనుభూతంలా వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ చెత్త డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు తీరని ద్రోహం చేయాలని చూస్తుందని విమర్శించారు.ఈ ద్రోహాన్ని ఎండగట్టాలంటే చలో పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో బొజ్జ శ్రీనివాస్ రెడ్డి ,మెండే కృష్ణయ్య యాదవ్, వడ్డే బాలయ్య, పెంటనోళ్ల యాదగిరి, మిట్టు నాయక్, గోపాల్ నాయక్, శ్రీరాములు యాదవ్,కడాల శ్రీశైలం, సతీష్ గుప్తా, ఇంద్రసేనారెడ్డి, బాబు నాయక్, శ్యాంసుందర్ రెడ్డి ,శ్రీను, సల్లా యాదగిరి,సన్నీ మహేష్,రైతులు యువత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళల భద్రతే లక్ష్యం..సంస్కార్ మెగా కౌన్సెలింగ్ ప్రోగ్రామ్ లో - సీపీ సుమతి

**– పోలీస్ రికార్డుల్లో పేరు నమోదైతే భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం – సీపీ సుమతి**

**– మహిళలపై వేధింపులు, చిన్నారులపై దాడులు వంటి చర్యలను ఏమాత్రం సహించబోమని స్పష్టం – సీపీ**








**హైదరాబాద్ మే 29 ( ప్రజా జ్యోతి ) :** మహిళలు, చిన్నారులపై జరుగుతున్న వేధింపులు, సైబర్ దాడులు, ఈవ్‌టీజింగ్, స్టాకింగ్ వంటి నేరాలను అరికట్టేందుకు మల్కాజిగిరి కమిషనరేట్ షీ టీమ్స్ చేపడుతున్న చర్యల్లో భాగంగా సంస్కార్ మెగా కౌన్సెలింగ్ ప్రోగ్రామ్ ను శుక్రవారం నాగోల్ లోని పీఎంఆర్ కన్వెన్షన్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజ్గిరి సీపీ సుమతి మాట్లాడుతూ మహిళల పట్ల గౌరవ భావన పెంపొందించడం, ప్రవర్తనలో మార్పు తీసుకురావడం, నేరాల పునరావృతిని నివారించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ముఖ్యంగా యువత, తొలిసారి నేరాలకు పాల్పడిన వారిపై మానసిక అవగాహన, భావోద్వేగ నియంత్రణ, చట్టపరమైన అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించారు. సమాజంలో మహిళలకు గౌరవం, భద్రత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. షీ టీమ్స్ లక్ష్యం కేవలం చట్ట అమలు మాత్రమే కాదు తప్పు చేసిన వారు తమ ప్రవర్తనను సరిదిద్దుకుని బాధ్యత గల పౌరులుగా మారేందుకు అవకాశం కల్పించడం అని అన్నారు. పోలీస్ రికార్డుల్లో పేరు నమోదైతే భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం ఉంటుందని, కఠిన చర్యల దశకు వెళ్లకముందే మార్పు అవసరమని సూచించారు. మహిళలపై వేధింపులు, గృహహింస, చిన్నారులపై దాడులు వంటి చర్యలను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి మే 18 వరకు మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్బీనగర్ జోన్లలో షీ టీమ్స్ 61 ఎఫ్ఐఆర్లు, 236 పెట్టీ కేసులు నమోదు చేసి మొత్తం 760 మందిని అదుపులోకి తీసుకున్నట్లు సీపీ వెల్లడించారు. వీరిలో 137 మంది మైనర్లు కాగా, 384 మంది 24 ఏళ్ల లోపు యువకులే ఉండటం ఆందోళన కలిగించే విషయమన్నారు. మహిళల భద్రత, సైబర్ సేఫ్టీ, పోక్సో చట్టం, సోషల్ మీడియా వినియోగంపై 406 విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాల్లో 53 వేల మందికి పైగా అవగాహన కల్పించినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ ఫాలోఅప్ కౌన్సెలింగ్ నిర్వహించి, అవసరమైతే చేంజ్ మెంటర్స్ ను నియమిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మనోజాగృతి సంస్థ సైకాలజిస్ట్ గీతా చల్లా, ఆమె బృందం ప్రవర్తనా మార్పు, భావోద్వేగ నియంత్రణ, సామాజిక బాధ్యత పై ప్రత్యేక సెషన్లు నిర్వహించారు. అలాగే భారతీయ న్యాయ సంహిత (దీచీూ), పోక్సో చట్టం, ఐటీ యాక్ట్ తదితర చట్టాల కింద నేరాలకు సంబంధించిన శిక్షలపై న్యాయ నిపుణులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ డీసీపీ డా. బి. అనురాధ, మహిళా భద్రత డీసీపీ టి. ఉషారాణి, అదనపు డీసీపీ కోటేశ్వరరావు, షీ టీమ్స్ ఏసీపీ వెంకటేశ్వర్లు, న్యాయ సలహాదారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసు సిబ్బంది, కౌన్సెలింగ్‌కు హాజరైన వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# క్షణాల్లో స్పందించినా... విధి గెలిచింది

**. గుండెపోటుతో కుప్పకూలిన మహిళకు ట్రాఫిక్ పోలీసులు, స్థానిక యువకుల సీపీఆర్**

**. కిమ్స్ ఆస్పత్రికి తరలించినా ఫలించని ప్రయత్నాలు**

**. సహాయం చేసిన పౌరులకు గుడ్ సమారిటన్ అవార్డు సిఫార్సు**

**బోయిన్ పల్లి, మే 29.(ప్రజా జ్యోతి):** మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా ట్రాఫిక్ పోలీసులు, స్థానిక యువకులు అత్యవసర పరిస్థితిలో ప్రాణాలను కాపాడేందుకు శాయశక్తులా ప్రయత్నించినా విధి గెలిచింది. గుండెపోటుతో రోడ్డుపై కుప్పకూలిన మహిళను కాపాడేందుకు క్షణాల్లో స్పందించి సీపీఆర్ నిర్వహించి, ఆస్పత్రికి తరలించినప్పటికీ ఆమె మృతి చెందడం విషాదాన్ని మిగిల్చింది.పంజాగుట్టలోని ద్వారకాపురి కాలనీకి చెందిన శ్రీమతి పొట్ల లావణ్య (45) శుక్రవారం ఉదయం భారత్ పెట్రోల్ పంప్ ఎదురుగా రోడ్డు దాటుతున్న సమయంలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురై స్పృహ తప్పి కుప్పకూలారు. ఈ ఘటనను గమనించిన







స్వామి గంగాధర్, ఎం.డి. ఆసిఫ్ వెంటనే స్పందించి ఆమెకు సహాయం అందించారు. సమాచారం అందుకున్న బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పీసీ భరత్, పీసీ మన్మదరావు, హెచ్‌జీ మునీందర్, క్రేన్ డ్రైవర్ సోహైల్, హెల్పర్ సచిన్ ఘటనాస్థలికి చేరుకుని మహిళకు సీపీఆర్ నిర్వహించారు.అదే సమయంలో అక్కడి నుంచి వెళ్తున్న ట్రాఫిక్ త్రిముల్‌ఘెర్రీ డివిజన్ ఏసీపీ జి. శంకర్ రాజు ఘటనను గమనించి తన సిబ్బందితో కలిసి స్వయంగా సీపీఆర్ నిర్వహించారు. అనంతరం గోల్డెన్ అవర్‌ను దృష్టిలో ఉంచుకుని తన అధికారిక వాహనంలో కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రికి తరలించి అత్యవసర వైద్యం అందించారు.అయితే వైద్యులు చేసిన పరీక్షల్లో ఆమె అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటన స్థానికులను కలచివేసింది.అత్యవసర సమయంలో మానవత్వంతో స్పందించి సహాయం చేసిన స్వామి గంగాధర్, ఎం.డి. ఆసిఫ్‌లను గుడ్ సమారిటన్ అవార్డుకు సిఫార్సు చేయనున్నట్లు ట్రాఫిక్ త్రిముల్‌ఘెర్రీ డివిజన్ ఏసీపీ జి. శంకర్ రాజు తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ దుండిగల్ సర్కిల్ గండిమైసమ్మ చౌరస్తా పార్టీ కార్యాలయంలో బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది



**కుత్బుల్లాపూర్ మే 29(ప్రజా జ్యోతి ):** కార్యక్రమ ఇంచార్జ్ గా మహంకాళి సికింద్రాబాద్ జిల్లా బీజేపీ ఇంచార్జ్ శ్రీ నందనం దివాకర్ పాల్గొని పార్టీ వివిధ కార్యక్రమాలపై భవిష్యత్తు లో పార్టీ విడివిధానాలు గురించి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తగిన సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షురాలు మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ , జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబెర్ ఏ మల్లేష్ యాదవ్ , సీనియర్ నాయకులు నల్ల రామచంద్రరెడ్డి ఏ శ్రీశైలం యాదవ్ , ప్రభాకర్ రెడ్డి , ఎం జంగారెడ్డి,ఆకుల మల్లేష్ , సదానందం ,ఆకుల విజయ్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి తురాయి భానుగౌడ్,నామాల శ్రీకాంత్,ఎం వెంకటేష్ నాయక్,కొమ్ము ప్రశాంత్,లక్ష్మారెడ్డి,తలారి రాజ్ కుమార్, క్యాసారం రాజు,ఆకుల యశ్వంత్, నవీన్ కుమార్, చిన్న ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ప్రజా సమస్యల పై పోరాటానికి, ప్రధాని నరేంద్ర మోడీ పాలన నచ్చి ఇంచార్జ్ దివాకర్ సమక్షంలో నిత్యం సోషల్ మీడియా కాంగ్రెస్ పార్టీ యాక్టీవ్ యువ నాయకుడు సిహెచ్ శ్రీకాంత్ బీజేపీ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్ వెంకటేష్ మహారాజ్



**బషీరాబాద్ మే 29 ప్రజా జ్యోతి :**బషీరాబాద్ మండల కేంద్రంలో 12వ వార్డులో నర్సోజి భార్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న వార్డు సభ్యులు జైహీర్, సీనియర్ నాయకుడు అంజి గౌడ్, స్థానిక సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ అంత్యక్రియలకు ఆర్థికసాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరేష్ ,స్థానిక యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు

**– జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**




**వికారాబాద్ ప్రతినిధి, మే 29(ప్రజా జ్యోతి):** జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎస్పీ స్నేహ మెహరతో కలిసి ఆయన సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలు (బ్లాక్ స్పాట్స్), ట్రాఫిక్ నియంత్రణ, హెచ్చరిక బోర్డుల ఏర్పాటు, రోడ్ల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటుపై విస్తృతంగా చర్చించారు. రహదారి నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, వాహనదారుల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అధిక వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం లోపించడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అంశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఆరోగ్య శాఖ అధికారి పవిత్ర, ఆర్ అండ్ బి అధికారి శ్రీధర్ రెడ్డి, పంచాయతీరాజ్ అధికారి ఉమేష్, డీఎస్పీలు, పోలీసు శాఖ, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కులక్చర్ల మండల కేంద్రంలో త్రాగునీటి సమస్యలు

**– గత నాలుగు రోజుల నుండి మిషన్ భగీరథ నీరు రాక ప్రజల అవస్థలు పట్టించుకోని ప్రజా ప్రతినిధులు**

**కుల్కచర్ల మండలం (ప్రజా జ్యోతి) మే 29** కుల్కచర్ల మండల కేంద్రంలో గత నాలుగు రోజుల నుండి నీరు రాక ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు అధికారు త్రాగునీటి సమస్య అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కూడా పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు తెలిపారు కరెంటు సమస్యల వల్ల సింగల్ పీస్ మోటార్లు కూడా నడవడం లేదు దీనితో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు తమ సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించాలని అధికారులను గ్రామ ప్రజలు కోరుతున్నారు

## హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు లా విద్యార్థుల సత్కారం



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** హైదరాబాద్‌లోని మహాత్మ గాంధీ లా కాలేజ్ విద్యార్థులు హైడ్రా లీగల్ సెల్‌లో 21 రోజుల ఇంటర్న్‌షిప్‌ను పూర్తి చేసిన సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. హైడ్రా చేపడుతున్న ప్రజా ఆస్తుల పరిరక్షణ, చెరువుల సంరక్షణ, అక్రమ ఆక్రమణల నివారణ, విపత్తుల సమయంలో సహాయక చర్యలను విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ విద్యార్థులకు సామాజిక బాధ్యతతో ప్రజా సమస్యలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ లా కాలేజ్ విద్యార్థులు శివ నేత రుషిత శంకరాచారి రాము ప్రశాంత్ మనిషా శశాంక్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు

## దుర్గం చెరువులో దూకి ఓ మహిళ అనుమానస్పద మృతి



**శేరిలింగంపల్లి, మే 29 (ప్రజాజ్యోతి):** శుక్రవారం తేదీ 29-05-2026 నాడు ఉదయం అందాజా 11:00 గంటల ప్రాంతంలో ఒక గుర్తు తెలియని మహిళ వయస్సు అందాజా 25 సంవత్సరాల నుండి 30 సంవత్సరాలు దుర్గం చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిందని సమాచారం రాగా, వెంటనే పోలీసు వారు వెళ్లి హైడ్రా సహాయంతో దుర్గం చెరువు నీటిలో వెతుకగా ఒక గుర్తు తెలియని మహిళ దుర్గం చెరువు లో పడి చనిపోయి ఉన్నది. మృతురాలిని పరిశీలించగా, వయస్సు అందాజా 25 సం రాల నుండి 30 సంవత్సరాల లోపు ఉన్నది. ఈమె చామన చాయ రంగు కలిగి ఉండి, నలుపు రంగు వెంట్రుకలు కలవు, నలుపు రంగు చుడిదార్, క్రీమ్ కలర్ లెగ్గిన్ ధరించి ఉన్నది. ఇట్టి మహిళా గురించి ఏదైనా ఆచూకీ తెలిసినచో వెంటనె మాదాపూర్ పోలీస్ స్టేషన్ సెల్ నెంబర్ 8712663109, కు లేదా డి.కృష్ణ మోహన్ ఎస్సై మాధాపూర్ గారి సెల్ నెంబర్ 8712663100 మొబైల్ నెంబర్ లకు తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి.

## ఫలించిన ఎమ్మెల్సీ కొమరయ్య కృషి .. మారిన టైమ్ టేబుల్

- ఎమ్మెల్సీ కొమరయ్య ప్రతిపాదనలకు ప్రభుత్వం పచ్చ జెండా
- గురుకులాల టైమ్ టేబుల్ లో మార్పులు చేస్తూ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు



**శేరిలింగంపల్లి,మే 29 (ప్రజాజ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా అన్ని గురుకులాల టైం టేబుల్‌పై పునఃసమీక్ష చేయాలని, అలాగే కామన్ స్టాఫ్ ప్యాట్రన్ ఉ కామన్ ప్రమోషన్ ఛానల్ అమలు చేయాలని ఇటీవల ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కొమరయ్య ప్రతిపాదనలు ఇదే అంశానికి సంబంధించి ఇటీవల టిఆర్ఇ ఐ ఆర్ బి చైర్మన్ సైదులు, సాంఘిక సంక్షేమ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షినిలకు రిప్రెసెంటేషన్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గారి ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికీ కృతజ్ఞతలు చెప్పిన మల్క కొమరయ్య ఇది ఎమ్మెల్సీ కృషి ఫలితమే,గురుకులాల్లో టైమ్ టేబుల్ మార్చాలన్న డిమాండ్ చాలా రోజులుగా పెండింగ్ లో ఉంది. ఈ సమస్యపై కౌన్సిల్ లో మాట్లాడటంతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మార్పులు చేసేలా ఎమ్మెల్సీ కొమరయ్య చూడటం శుభపరిణామం ఇది ముమ్మాటికీ ఎమ్మెల్సీ కొమరయ్య కృషి ఫలితమే అంటూ.. కృతజ్ఞతలు చెబుతున్న గురుకులాల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## అంగడి బజార్ కాలనీకి వెలుగులు

- కౌన్సిలర్ కళ్యాణి చొరవతో 15 కరెంటు స్తంభాలు మంజూరు




**చేవెళ్ల మే 29(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు అంగడి బజార్ కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యలకు ఎట్టకేలకు పరిష్కారం దొరికింది. కాలనీవాసుల ఇబ్బందులను గుర్తించిన కౌన్సిలర్ మంగలి కళ్యాణి యాదగిరి ప్రత్యేక చొరవతో కాలనీకి 15 విద్యుత్ స్తంభాలు, వీధి లైట్లు మంజూరయ్యాయి. కాలనీలో చాలాకాలంగా సరైన లైటింగ్ సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా.. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన కౌన్సిలర్ కళ్యాణి యాదగిరి వెంటనే స్పందించేలా చేశారు. దీంతో విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం కాలనీలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. త్వరలోనే విద్యుత్ స్తంభాల ఏర్పాటు, లైటింగ్ పనులు చేపడతామని హామీ ఇచ్చారు. కాలనీలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన కౌన్సిలర్ మంగలి కళ్యాణి యాదగిరికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## నిరసనలో కదం తొక్కాలి గళం విప్పాలి

- ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు
- ధర్నా చౌక్ వద్ద నేడు ఫార్మా బాధిత రైతుల నిరసన

**యాచారం, మే 29 (ప్రజాజ్యోతి):** ఫార్మాసిటీ బాధిత రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు రూపొందించుకున్న కార్యాచరణ మేరకు ఫార్మా బాధిత గ్రామాల రైతులంతా కదం తొక్కుతూ తమ నిరసనగలం విప్పుతూ నిరసన పోరాటాలకు సన్నద్ధం కావాలని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు శుక్రవారం పిలుపునిచ్చారు. నగరంలోని ధర్నా చౌక్ వద్ద నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఫార్మాసిటీ బాధిత రైతుల నిరసన కార్యక్రమం ఉంటుందని సభ్యులు చెప్పారు. ఎన్నికల సమయంలో ఇక్కడి రైతులకు అండగా ఉంటామని కాంగ్రెస్ నేతలంతా నాడు హామీలెన్నో ఇచ్చారని గుర్తు చేశారు. హామీల సాధనలో రైతులంతా ఇంకా వివక్షకు గురవుతూనే ఉన్నారని ఇంకా ఎన్నాళ్ళు ఈ వివక్ష అని ప్రశ్నించారు. ఈ క్రమంలో ఫార్మాసిటీ సమస్య మండలంలోని రైతులందరి సమస్యగా భావించాలని మండల వ్యాప్తంగా రైతులంతా నిరసనకు భారీగా తరలి వెళ్లాలని చెప్పారు. నిరసనలో రైతులు, కూలీలు, ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరూ తండోపతండాలుగా కదిలి పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## దేవాలయ నిర్మాణానికి రూ.25 వేల విరాళం

- పోచాబోయిన జగదీష్ యాదవ్



**ఎల్బీనగర్( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** మన్సూరాబాద్ డివిజన్ జడ్జెస్ కాలనీలో నిర్మితమవుతున్న శ్రీ బంగారు పోచమ్మ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి బీఆర్ఎస్ మాజీ డివిజన్ అధ్యక్షుడు పోచాబోయిన జగదీష్ యాదవ్ తన వివాహ వార్షికోత్సవం సందర్భంగా రూ.25,000 విరాళంగా అందజేశారు. అమ్మవారి ఆశీస్సులతో దేవాలయ నిర్మాణం విజయవంతంగా పూర్తై భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మారోజు షణ్ముఖ చారి బిక్షపతి సాగర్ బిక్షపతి గౌడ్ మాధవరెడ్డి రమేష్ ఎం శివ చింత శరత్ అరుణ్ కుమార్ సోమిరెడ్డి నరేష్ యాదవ్ చిన్న యాదవ్ గణేష్ యాదవ్ ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులందరికీ గుర్తింపు ఇవ్వాలి





- వికారాబాద్ సమావేశ తీర్మానం

**వికారాబాద్ ప్రతినిధి, మే 29( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమమే ఉద్యోగంగా భావించి క్రియాశీలంగా పనిచేసిన అన్ని ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వ ఫలాలు అందజేయాలని వికారాబాద్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. శుక్రవారం వికారాబాద్‌లోని వికాస్ జూనియర్ కళాశాల ఆవరణలో తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా మాజీ అధ్యక్షుడు, ఉద్యమ నేత కే. శ్రీనివాస్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పార్టీలకు అతీతంగా ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడు, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఎన్. శుభప్రధ పటేల్ మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లాలో మేధావులు, కళాకారులు, జర్నలిస్టులు, ఉద్యోగులు, విద్యార్థులు కలిసి ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. కేసులు నమోదైన వారిని భవిష్యత్తు దృష్ట్యా రక్షించినప్పటికీ, వారికి ప్రభుత్వం న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటివరకు అమరవీరుల కుటుంబాలు, వికలాంగులు, జైలు శిక్ష అనుభవించినవారు, కేసులు ఎదుర్కొన్నవారిని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిపారు. అదే విధంగా ఉద్యమంలో బాధ్యతలు నిర్వహించిన ప్రతి క్రియాశీలక కార్యకర్తకు కూడా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మరో ఉద్యమ నాయకుడు, రాష్ట్ర ఆర్టీఏ సభ్యుడు ఎర్రవల్లి జాఫర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులకు ఇప్పటివరకు పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సానుకూల వైఖరి కలిగి ఉందని, ఉద్యమ నాయకులతో కేశవరావు అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయడం దీనికి ఉదాహరణ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసన సభాధిపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఉద్యమకారుల ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యమకారుల ప్రతిపాదనలను శాసనసభ్యుల ద్వారా కమిటీకి, తద్వారా ముఖ్యమంత్రికి అందజేయాలని నిర్ణయించారు. సమావేశంలో బైండ్ల విజయకుమార్, ఎం. సురేష్, రవిశంకర్, గంగ్యా నాయక్, కే. భాను, టి. రామచందర్, శివకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, జూన్ 2న జరగనున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని ఉద్యమకారులు అమరవీరుల స్థూపం వద్దకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఆ రోజు అమరవీరులకు నివాళులు అర్పించి, ఉద్యమకారుల ప్రతిపాదనలను శాసన సభాధిపతికి అందజేయాలని నిర్ణయించారు.

# వరి ధాన్యం కొనుగోలు జాప్యం చేయొద్దు





- కొనుగోలు కేంద్రాలు మిల్లులను పరిశీలించిన కలెక్టర్
- కూలీల కొరత లేకుండా నిర్వాహకులు చూసుకోవాలి
- ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆరా తీసిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**తాండూరు మే 29 ప్రజా జ్యోతి :-** వరి ధాన్యం కొనుగోలులో నిర్వాహకులు నిర్లక్ష్యం చేయొద్దని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. శుక్రవారం రోజు నియోజకవర్గంలోని యాలాల మండలంలో కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి నిర్వాహకులకు సూచించారు. తాండూర్ నియోజకవర్గం యాలాల్ మండలం పరిధి లక్ష్మీనారాయణపూర్ వద్ద గల రైస్ మిల్లుతో పాటు ,ఐ కే పి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు, జనగణనకు సంబంధించిన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో భాగంగా లక్ష్యంగా పెట్టుకున్న ధాన్యాన్ని సకాలంలో అన్లోడింగ్ చేయాలని ఆదేశించారు. అలాగే వరి ధాన్యం తరలించేందుకు లారీలు, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. ధాన్యం అన్లోడింగ్ ను మరింతగా వేగవంతం చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. యాలాల్ మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను అధికారులతో కలిసి పరిశీలించారు.ధాన్యం తరలించేందుకు లారీలు ఎన్ని వస్తున్నాయని ఆరా తీశారు. లక్ష్మీనారాయణ పూర్ లో గల శ్రీ బాలాజీ రైస్ మిల్ ను ఆయన తనిఖీ చేశారు . ధాన్యం నిల్వల వివరాలను మిల్ యజమానితో ఆరా తీశారు. యాలాల్ మండల కేంద్రంలో కొనసాగుతున్న జన గణన ప్రక్రియ నమోదును పరిశీలించారు. జనగణన నమోదు లో ఏవైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టి కి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. మండలం లో నిర్మాణములో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను సకాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని సమర్థిదాధికాలను ఆదేశించారు.అనంతరం మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల లో నా బార్డ్ నిధులతో జరుగుతున్న నిర్మాణ పనులు టాయిలెట్లు, అదనపు తరగతి గదుల నిర్మాణా పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. పనులను విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందుగానే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాశాఖాధికారి రేణుకదేవి, తాండూర్ ఆర్డీవో అనిత, యాలాల తహసీల్దార్ గాయత్రి, ఎంపీడీఓ శ్రీనిజ, డీ. టీ. కిరణ్ కుమార్, ఆర్ఐ. శివ చరణ్, ఎంపీవో ఆనంద్ రావు, డీఎం సి ఎస్ మోహన్ కృష్ణ , డి ఎస్ ఓ సుదర్శన్, మండల విద్యాధికారి మహిపాల్ రెడ్డి సంబంధిత అధికారులు ఉన్నారు.

# కోహెడ భూ బాధిత రైతులకు ఆదుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- సమస్యపై ప్రశ్నిస్తున్న రైతులపై అరెస్టులకు పాల్పడవద్దు
- బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సరైన నష్టపరిహారం అందించాలి



**ఇబ్రహీంపట్నం మే 29 ప్రజాజ్యోతి:** కోహెడ భూ బాధిత రైతులకు ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి శుక్రవారం కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి, వినతిపత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, జిహెచ్ఎంసి ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని, కోహెడ భూ బాధిత రైతులకు న్యాయం చేయాలని, బాధిత రైతులను ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి శుక్రవారం కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి, రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఫ్రూట్ మార్కెట్ నిర్మాణం కోసం ఇప్పటికే కేటాయించిన భూమిని పక్కనబెట్టి, ప్రస్తుతం సర్వే నం. 167/1లో సుమారు 264 ఎకరాల భూమిని తీసుకుంటున్న సందర్భంగా.. ఈ భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్న సుమారు 160 మంది రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఈ భూమిలో కొన్ని సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న రైతుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకొని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన విధంగా సరైన నష్టపరిహారం అందించి రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరినట్టు తెలిపారు. అలాగే జూన్ 3న ఫ్రూట్ మార్కెట్‌కు శంకుస్థాపన జరగనున్నట్లు సమాచారం అందడంతో ఆలోపు పేద రైతుల జీవన భద్రతను పరిరక్షించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, సమస్యపై ప్రశ్నిస్తున్న అమాయక రైతులపై అరెస్టులు, బెదిరింపులు, దాడుల వంటి చర్యలకు పాల్పడకుండా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు 'భరోసా చెక్కు'

- చేవెళ్లలో రూ.2 కోట్ల డ్వాక్రా రుణాల పంపిణీ
- మహిళల ఆర్థిక బలోపేతమే ప్రభుత్వ ధ్యేయం
- ఎమ్మెల్యే కాలే యాదయ్య








చేవెళ్ల మే 29(ప్రజా జ్యోతి): మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధికి చెందిన 15 మహిళా సంఘాలకు రూ.2 కోట్ల విలువైన డ్వాక్రా రుణాలను పంపిణీ చేసి మహిళలకు భరోసా కల్పించింది. చేవెళ్ల మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య మహిళా లబ్ధిదారులకు రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. మహిళా సంఘాలు స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకొని కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. మహిళలు వ్యాపార, ఉపాధి రంగాల్లో రాణించి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, టీపీసీసీ రచన కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, రాములు, కౌన్సిలర్లు దావల్గారి గోపాల్ రెడ్డి, మంగలి కళ్యాణి యాదగిరి, సుచిత బలవంత్ రెడ్డి, దూత మల్లేష్, దప్పు సువర్ణ చందు, తాళ్లపల్లి నరసింహులు, మాధవి యాదిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, నరేందర్, అటన మహిళా సమైక్య ప్రతినిధులు అదనపు జిల్లా మిషన్ కోఆర్డినేటర్ శ్రీలత టౌన్ మిషన్ కోఆర్డినేటర్ బాలరాజు ఆర్పీలు పొదుపు సంఘాల మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వేస్ట్ సిటీ బిల్డర్ అసోసియేషన్ సమావేశం

**-అసోసియేషన్ చైర్మన్ మిరియాల రాఘవరావు**

**శేరిలింగంపల్లి, మే 29 (ప్రజాజ్యోతి):** గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ కార్యనిర్వాహక వర్గ సభ్యుల సమావేశమును గురువారం నాడు నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా సెంట్రింగ్ కాంట్రాక్టర్ల సమ్మె, నిర్మాణరంగం ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించడం జరిగింది. సమావేశంలో అసోసియేషన్ చైర్మన్ మిరియాల రాఘవరావు మాట్లాడుతూ... సెంట్రింగ్ కాంట్రాక్టర్ల సమ్మె ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా రేట్లు పెంచమనడం సమంజసం కాదని అన్నారు. నిర్మాణం ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సెంట్రింగ్ కాంట్రాక్టర్లు సమ్మె విరమించాలని కోరారు.అసోసియేషన్ ప్రెసిడెంట్ కె. రాజా రెడ్డి మాట్లాడుతూ... ఒకపక్క జరుగుతున్న యుద్ధాల వల్ల పెరుగుతున్న మెటీరియల్ ధరలు తోపాటు ఈ సమ్మె కారణంగా చిన్న బిల్డర్స్ చాలా సమస్యలను ఎదుర్కొంటున్నట్టుగా వాపోయారు. అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ స్వప్న శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రభుత్వం మార్కెట్ విలువలను పెంచడానికి చేస్తున్న ప్రయత్నాలు ఈ సమయంలో చాలా ఇబ్బందిగా ఉంటుందని,ఎస్ ఎఫ్.టి రేట్లు పెరగకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పి.బి.ఎస్. విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్ అధ్వానంగా ఉందని, బిల్డింగ్ కంప్లీట్ అయిన తర్వాత కూడా ట్రాన్స్ఫార్మర్స్ పొందడంలో ఎదురవుతున్న ఇబ్బందులు దాని కారణంగా కస్టమర్ల ద్వారా జరుగుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వము ట్రాన్స్ఫార్మర్లు ఆక్యుపెన్సి సర్టిఫికెట్ తో ముడి పెట్టకుండా పనిచేసుకునే విధంగా చూడాలని రిజిస్ట్రేషన్ చార్జెస్ పర్సంటేజ్ ని లొగడ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ సమయంలో తగ్గించినట్లుగా, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా తగ్గించి కస్టమర్స్ కు చేయూతను అందించాలని కోరారు. టెక్నికల్ అడ్వైజర్ సుమా రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం బిల్డింగ్ పర్మిషన్ టైం లో కలెక్ట్ చేస్తున్న లేబర్ సెస్ నుండి సెంట్రింగ్ కాంట్రాక్టర్లకు న్యాయం చేయాలని కోరారు ఈ సమావేశంలో పులి మురళి,ఉపేందర్ రెడ్డి, చక్రపాణి, వాసుదేవరావు,రామకృష్ణ, విజయ ప్రతాపరెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయిలో అరిస్టాటిల్ పీజీ కళాశాలకు ప్రతిష్టాత్మక విద్యా విశిష్టత అవార్డు

***విద్య, పరిపాలన, ప్లేస్‌మెంట్లు, మౌలిక సదుపాయాల్లో విశిష్ట ప్రతిభకు "ట్రస్టెడ్ అండ్ ఫ్యూచరిస్టిక్ బిజినెస్ ఽ మేనేజ్‌మెంట్, పరిపాలన, ప్లేస్‌మెంట్లు, మౌలిక సదుపాయాల్లో విశిష్ట ప్రతిభకు "ట్రస్టెడ్ అండ్ ఫ్యూచరిస్టిక్ బిజినెస్ ఽ మేనేజ్‌మెంట్ స్టడీస్ కాలేజ్ ఆఫ్ ది ఇయర్--2026" అవార్డు***

**బెంగళూరు, మే 29, 2026:** హైదరాబాద్‌కు చెందిన అరిస్టాటిల్ పీజీ కళాశాల (స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్) జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవాన్ని అందుకుంది. బెంగళూరులోని తాజ్ వెస్ట్ ఎండ్ హోటల్‌లో బిగిన్అప్ వెంచర్స్ ఇండియా నిర్వహించిన ఎడ్యుకేషన్ ఽ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అవార్డ్స్--2026 కార్యక్రమంలో కళాశాలకు "ట్రస్టెడ్ అండ్ ఫ్యూచరిస్టిక్ బిజినెస్ ఽ మేనేజ్‌మెంట్ స్టడీస్ కాలేజ్ ఆఫ్ ది ఇయర్--2026" అవార్డును ప్రదానం చేశారు. విద్యా ప్రమాణాలు, అకడమిక్ ప్రతిభ, సమర్థవంతమైన పరిపాలన, ఉత్తమ ప్లేస్‌మెంట్లు, ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనలో అరిస్టాటిల్ పీజీ కళాశాల సాధించిన విశేష పురోగతిని గుర్తించి ఈ అవార్డును ప్రకటించారు.

దేశవ్యాప్తంగా 450కు పైగా విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల ప్రముఖులు పాల్గొన్న ఈ జాతీయ స్థాయి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎల్. శ్రీనివాస్ రెడ్డి సంస్థ తరఫున అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఈ గౌరవాన్ని కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు భాగస్వాములందరికీ అంకితం చేస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన విద్య, ఆవిష్కరణాత్మక బోధన, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన శిక్షణ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం కళాశాల నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. సి.ఆర్. చంద్రశేఖర్, సీఏ కె. రఘు, డా. రాజా విజయ్ కుమార్, ప్రొఫెసర్ డా. అజయ్ చంద్రన్ సి.కె. ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు.




అలాగే షాజియా అవస్థి, సీఏ అర్జున్ కె.ఆర్., డా. వి. ప్రభుదేవ్, డా. పురుషోత్తం బంగ్ ప్యానెల్ చర్చల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు ప్రొఫెసర్ ఎల్. శ్రీనివాస్ రెడ్డిని అభినందిస్తూ, ఈ అవార్డు అరిస్టాటిల్ పీజీ కళాశాల విద్యా ప్రతిష్టకు, నాణ్యతకు, విశిష్టతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ గుర్తింపు సంస్థను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు

# పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రం పునః ప్రారంభం

**తలకొండపల్లి,మే 29 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో సహకార సంఘం గోదాం వద్ద పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని సింగల్ విండో అధ్యక్షుడు గట్ల కేశవరెడ్డి శుక్రవారం ప్రారంభించారు.గత సంవత్సరం ఏప్రిల్ నెలలో ప్రారంభించిన పొద్దుతిరుగుడు కొనుగోలు,అనుమతులు లేవని యాసంగిలో కొనుగోళ్లు నిలిచిపోవడంతో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సింగల్ విండో అధ్యక్షుడు గట్ల కేశవరెడ్డి పలుమార్లు ప్రభుత్వానికి రైతులతో కలిసి విన్నవించారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రంగారెడ్డి జిల్లాకు ఏకైక పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రం తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ పిఏసిఎస్ కు మంజూరు చేయడం పట్ల గట్ల కేశవరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.పొద్దుతిరుగుడు పంట పండించిన రైతుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి,ఎంపీ



మల్లురవికి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి రైతుల తరఫున ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ...రంగారెడ్డి జిల్లాలో ఏకైక పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రం పడకల్ పిఏసిఎస్ గోదాం వద్ద ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.ఈ గోదాం వద్ద 30 వేల క్వింటాల్ పొద్దుతిరుగుడు గింజలు కొనుగోలు చేయవచ్చని ఆయన తెలిపారు. రైతులు పండించిన పొద్దుతిరుగుడు గింజలకు క్వింటాలుకు రూ.7,721 మద్దతు ధరను నిర్ణయించారని ఆయన పేర్కొన్నారు.గత ఏడాదితో పోలిస్తే ఇది రైతులకు గణనీయమైన ప్రయోజనాన్ని చేకూరుస్తోంది ఆయన కొనియాడారు.రైతులు దళారులకు అమ్మి నష్టపోకుండా,ప్రభుత్వం ప్రకటించిన ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా రైతులు గట్ల కేశవరెడ్డికి అభినందనలు తెలిపారు.రైతుల కోసం రైతుపక్షపాతిగా అనేక రకాల సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ రాములు,మాజీ ఎంపీటీసీ నర్సమ్మ,మాజీ ఎంపీటీసీ జోగు రమేష్ కాంగ్రెస్ నాయకులు లట్టుపల్లి జగ్గారెడ్డి,రమాదేవి,స్వామి,చెన్నయ్య,మల్లేష్,రాందాసు,శ్రీశైలం, జలెందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశ్ ఇన్‌స్టిట్యూట్ భారత సైన్యంతో అవగాహన (ఎం ఓ యు) కుదుర్చుకుంది.

**ఈ ఒప్పందం ద్వారా సైనిక సిబ్బంది మరియు వారి కుటుంబాలకు విద్యా పరమైన సహాయాన్ని అందించనుంది**

**అల్వాల్ మే 29 (ప్రజా జ్యోతి):** భారత సైన్యంలో విశేష సేవలు అందిస్తున్న పారా మిలిటరీ దళాలు, ఆర్మీ సిబ్బందికి చెందిన పిల్లలకు పోటీ పరీక్షల నిమిత్తం శిక్షణ తీసుకునే వారికి మద్దతుగా ఉపకార వేతనాలు అందజేస్తూ ఆకాష్ విద్యాసంస్థ బాసటగా నిలుస్తుందని ఆకాష్ విద్యా సంస్థల ప్రతినిధి అమిత్ కుమార్ స్పష్టం చేశారు. భారత సైన్యంలో పనిచేసే సిబ్బంది పిల్లలకు చేయూత అందించడమే లక్ష్యంగా ఈ అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు తెలిపారు. తిరుమలగిరిలోని ఆకాష్ విద్యాసంస్థ భారత సైన్యంలో విధులు నిర్వహించే పారా మిలిటరీ దళాలతో అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేసి దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలంగాణ ఆకాష్ విద్యా సంస్థల ప్రతినిధి అమిత్ కుమార్ తెలిపారు. భారత సైన్యానికి ఆకాష్ విద్య సంస్థలకు మధ్య జరిగిన అవగాహన ఒప్పంద పత్రాన్ని సంస్థ ప్రతినిధులు విడుదల చేశారు. భారత సైన్యంలో ఉన్న మాజీ సైనికులు దివ్యాంగులు అమరవీరుల కుటుంబాలకు ఉపకార వేతనాలు,నూతన విద్య విధానం, కెరీర్ గైడెన్స్ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సైన్యంలో సేవలందిస్తూ విధి నిర్వహణలో మరణించిన సైనిక అధికారుల పిల్లలకు కేవలం రిజిస్ట్రేషన్ ఫీజు మాత్రమే తీసుకొని 100% మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపారు. అంగవైకల్యం ఉన్న సైనిక అధికారుల పిల్లలకు శౌర్య పురస్కార గ్రహీతలకు ట్యూషన్ ఫీజులో 100% మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సేవలందిస్తున్న వారితోపాటు పదవి విరమణ చేసిన వారికి ట్యూషన్ ఫీజులో 20% మినహాయింపు వర్తిస్తుందని అన్నారు. ఈ అవగాహన ఒప్పందాలలో ఇంజనీరింగ్ మెడికల్ ప్రవేశ పరీక్షల పోటీ తత్వ అభివృద్ధి మార్గాలను అనుసరించాలనుకునే విద్యార్థులకు ఆర్థిక అడ్డంకులను తొలగించి వారి విద్యా సందర్భం మెరుగుపరచడమే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం మూలంగా భారత సైన్యానికి చేయూత అందించడంతోపాటు సేవ చేసే అవకాశం దక్కుతుందని సంతోషం వ్యక్తం చేశారు.




## సీసీ రోడ్డు పనులను పనిశీలించిన కౌన్సిలర్

**మేడ్చల్, మే 29 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్నటువంటి సిసి రోడ్డు పనులను స్థానిక కౌన్సిలర్ మీరు కంటి శ్రీలత రమేష్ యాదవ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రూ.20 లక్షల నిధులతో నూతన సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. వార్డు పరిధిలో ప్రజలకు మౌనిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని, వార్డు పరిధిలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తామని కౌన్సిలర్ నీరు గంటి శ్రీలత రమేష్ యాదవ్ తెలిపారు.



## వెంకటపురంలో ప్రగతి మహిళా పొదుపు సంఘం కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**- మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ నాయకుల మద్దతు**



**అల్వాల్, మే 29 ప్రజా జ్యోతి:** వెంకటపురం ప్రాంతంలో ప్రగతి మహిళా పొదుపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. మహిళల ఆర్థిక స్వావలంబన, సంఘీభావం మరియు సామాజిక అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, మహిళా సంఘాలు సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. పొదుపు సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలపడటమే కాకుండా కుటుంబాల అభ్యున్నతికి కూడా దోహదపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం మహిళల సంక్షేమానికి మరిన్ని ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.



కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు తోట లక్ష్మీకాంత్ రెడ్డి మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ, మహిళల సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే మాజీ కార్పొరేటర్ రాజేంద్రనాథ్ మాట్లాడుతూ, పొదుపు సంఘాలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంత మహిళల ఆర్థికాభివృద్ధికి బలమైన వేదికలుగా నిలుస్తున్నాయని తెలిపారు. మహిళలు ఐక్యంగా ఉండి తమ సమస్యల పరిష్కారం కోసం ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బబిత, జ్యోతి మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక మహిళలు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు.కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగగా, మహిళల భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## వంటావార్పుతో వివోఏల నిరసన

**- 12వ రోజుకు చేరిన సమ్మె.. వేతనాలు పెంచాలని డిమాండ్**

**- వివో ఏల సమ్మెకు మద్దతు తెలిపిన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**



**చేవెళ్ల మే 29(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయం ఎదుట వివోఏలు చేపట్టిన సమ్మె శుక్రవారం 12వ రోజుకు చేరుకుంది. కనీస వేతనాలు లేక కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తూ వివోఏలు వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా తమ వేతనాలను ప్రభుత్వం పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు తాటికొండ కవిత మాట్లాడుతూ తాము చేస్తున్న పనికి తగిన గౌరవ వేతనం కల్పించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వంటావార్పు కార్యక్రమానికి తలారం గ్రామ సర్పంచ్ కావలి లక్ష్మీ ప్రసన్న శేఖర్ సరుకులు అందజేసి మద్దతు తెలిపారని, మండలంలోని 40 మంది వివోఏల తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని కవిత పేర్కొన్నారు. ప్రభుత్వం చాలీచాలని జీతాలు ఇస్తుండగా ఒక దాతగా ముందుకు వచ్చి భోజనానికి సహకరించడం అభినందనీయమన్నారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ కార్యక్రమానికి హాజరై వివోఏల సమ్మెకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ప్రమీల, మండల కోశాధికారి రావుల జ్యోతి, సలహాదారుడు చంద్రశేఖర్, వివోఏలు రమేష్, జంగయ్య, సప్న, అనిత, జ్యోతి, స్వప్న, అమృత, హేమలత, లలిత, సుజాత, సుశీల, రాములు, నిర్మల, అస్రా బేగం తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధితో పేదలకు భరోసా

**- లబ్ధిదారుకు చెక్కు అందజేసిన భీమ్ భరత్**



**చేవెళ్ల మే 29(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామెన భీమ్ భరత్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన భుజంగ రెడ్డికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ సర్పంచ్ పామేన నర్సింలు, లింగారెడ్డిగూడ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులు.. ఉరేసుకున్న వివాహిత

**యాచారం, మే 29 (ప్రజాజ్యోతి):** వరకట్న దురాచారం పిశాచమై ఓ వివాహిత నిండు ప్రాణాన్ని బలిగొంది. మండల పరిధిలోని ఎర్ర గొల్ల తండాలో ఈ ఘటన చోటు చేసుకోగా తండాలో విషాదం ఆవరించింది. శుక్రవారం సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎర్రగొల్ల తండాలో నివాసముంటున్న వివాహిత రమావత్ శివాని తరచూ వరకట్నం వేధింపులకు గురయ్యేదని ఈ క్రమంలో వేధింపులు భరించలేక శివాని ఈ నెల 28న రాత్రి 7:30 గంటలకు తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. ఈ విషయంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ వెల్లడించారు.

## వివోఏల సమస్యల పరిష్కారంకై ఎంపీడీవో కార్యాలయం వద్ద రిలే దీక్షలు

- మద్దతు తెలిపిన తలకొండపల్లి సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్



**తలకొండపల్లి,మే 26 (ప్రజాజ్యోతి):**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో వివోఏలు తమ సమస్యలు పరిష్కరించాలంటూ మండల పరిషత్ కార్యాలయం వద్ద గత వారం రోజులుగా రిలే దీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా శుక్రవారం తలకొండపల్లి సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్,రాంపూర్ సర్పంచ్ వట్టెల నిర్మలశ్రీశైలం యాదవ్,వెంట్రావుపేట సర్పంచ్ ఇమిడి మహేష్ లు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ కటికెల శేఖర్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వీఓఏలకు ఇచ్చి హామీలు వెంటనే అమలు చేయాలని వారిని శాశ్వత ఉద్యోగాలుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీని వెంటనే అమలు చేసి గౌరవ వేతనం నెలకు రూ.26వేల రూపాయలు వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విఓల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.చాలీ చాలనీ జీతాలతో పనిచేస్తున్న విఓఎలకు 26వేల జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు.విఓఏల పని భారం తగ్గించాలని,అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని,58 జీవోను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వివోఏలకు సాధారణ ఆరోగ్య బీమా సౌకర్యం రూ.20 లక్షల వరకు కల్పించాలన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి వివోఏల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్,రాంపూర్ సర్పంచ్ వట్టెల నిర్మలశ్రీశైలం యాదవ్,వెంట్రావుపేట సర్పంచ్ ఇమిడి మహేష్,వివోఏలు తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అండగా నిలిచిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి,మే 29 (ప్రజాజ్యోతి):**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లోకం శేఖర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న కల్వకుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నూకం శేఖర్ ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. మఅనంతరం ఖానాపూర్ గ్రామానికి కర్కస్ తండా చెందిన సభవత్ దేవ్ విధులకు వెళ్తుండగా టాక్ రాజ్ గూడ ఆవరణలో యాక్సిడెంట్ కావడం జరిగింది.విషయం కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా తెలుసుకున్న కల్వకుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి యశోద హాస్పిటల్ కి వెళ్లి గాయపడిన బాధితుల్ని పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి మెరుగన్న వైద్యం అందించాలని డాక్టర్లతో సూచించారు మ.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవాంఛ నరసింహ రాజు రెడ్డి,వార్డ్ నెంబర్ రాజేందర్,పోతుగంటి గణేష్,బైండ్ల శేఖర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి ఆర్థిక ప్రోత్సాహం



**తలకొండపల్లి,మే 29 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామంలో వార్డు సభ్యులురాలు బొచ్చుపల్లి లక్షిదేవి భర్త బొచ్చుపల్లి వెంకటయ్య అనారోగ్యానికి గురై చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ విషయాన్నీ గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డీ స్వయానా బొచ్చుపల్లి వెంకటయ్య ఇంటికి వెళ్లి శుక్రవారం పరామర్శించి తన ఆరోగ్యం గురించి ఆరా తీయడం జరిగింది.అలాగే వారికి తక్షణ ఆర్థిక సహాయం కింద రూ.10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లింగ రావు పల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డితో పాటు మాజీ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య,వార్డు సభ్యురాలు బొచ్చుపల్లి లక్షిదేవి వెంకటయ్య,రాములు, చెన్నయ్య, రబ్బాని,ప్రసాద్ తదితరులు ఉన్నారు.ం

## శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సు

**హుస్నాబాద్** శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ లో మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ రాసారు. తెలంగాణలో ప్రత్యేకించి ఉత్తర తెలంగాణ జిల్లాలలో సింగరేణి కాలరీస్ ద్వారా బొగ్గు తవ్వకం కార్యకలాపాలు బలంగా ఉన్నాయి.

# మేడ్చల్ లో 'ఇవాక్యూ' భూముల కలకలం

- రోడ్డున పడ్డ వందలాది మంది ప్లాట్ల కొనుగోలుదారులు
- దశాబ్దాల నాటి పట్టా భూమి ఒక్కసారిగా 'ఇవాక్యూ'గా మార్పు
- నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు.. లబోదిబోమంటున్న మధ్యతరగతి బాధితులు
- గంగా గ్రాండ్యూర్ - డ్రీమ్ డెవలపర్స్ వెంచర్‌లో చిక్కుకున్న కోట్లాది రూపాయలు
- ఉన్నతాధికారుల విచారణకు బాధితుల డిమాండ్

**మేడ్చల్, మే 29 (ప్రజాజ్యోతి):** కాయ కష్టం చేసే సామాన్యులు, రిటైర్మెంట్ సొమ్మును దాచుకున్న మధ్యతరగతి ప్రజలు తమ సొంతింటి కల నెరవేర్చుకోవాలని ఆశపడి భూములు కొంటే.. వారి ఆశలపై రెవెన్యూ అధికారులు సిరా చల్లారు. దశాబ్దాల క్రితం పట్టా భూమిగా ఉండి, క్రయవిక్రయాలు జరిగిన రికార్డులు ఒక్కసారిగా మారిపోవడంతో వందలాది మంది బాధితుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. మేడ్చల్ మండలం అత్వెల్లి గ్రామంలోని సర్వే నెంబర్ల భూమి ఇప్పుడు తీవ్ర వివాదాస్పదంగా మారి, వందలాది కుటుంబాలను రోడ్డున పడేసే పరిస్థితికి చేరింది.

**రికార్డుల ప్రకారం :**

రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తే ఈ వివాదం వెనుక దశాబ్దాల చరిత్ర కనిపిస్తోంది. అత్వెల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ ఫయాసోద్దీన్ పేరు మీద 1987-88 ఆర్థిక సంవత్సరం వరకు ఈ భూమి స్పష్టమైన పట్టా భూమిగా రిజిస్టర్ అయి ఉంది. అయితే 1988 సెప్టెంబర్ నుంచి రికార్డులలో అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి. అత్వెల్లి గ్రామంలోని అత్యంత విలువైన సర్వే నెంబర్ 346లో (13.29 ఎకరాలు), 347లో (11.02 ఎకరాలు) వీటితో పాటు మరికొన్ని సర్వే నెంబర్లను మేనేజింగ్ ఆఫీసర్ రికార్డుల్లో ఇవాక్యూ ప్రాపర్టీ (దేశ విభజన సమయంలో వదిలివెళ్లిన ఆస్తి)గా మారుస్తూ, ప్రభుత్వ



ఆధీనంలోకి తీసుకువచ్చారు. దశాబ్దాలుగా ప్రైవేటు వ్యక్తుల పేరిట ఉన్న భూమి, హఠాత్తుగా ఇవాక్యూ ప్రాపర్టీగా మారడంపై ఇప్పుడు అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**వెంచర్ ఏర్పాటు.. తాజాగా రిజిస్ట్రేషన్ల బ్రేక్ :**

ఇవాక్యూ ప్రాపర్టీగా పూర్తిస్థాయిలో రికార్డుల్లో స్థిరపడకముందే, ఇక్కడ గంగా గ్రాండ్యూర్ - డ్రీమ్ డెవలపర్స్ పేరుతో ఒక భారీ లేఅవుట్ ఏర్పాటైంది. రియల్ ఎస్టేట్ మార్కెట్ నమ్మకాలను చూసి, ఎలాంటి వివాదాలు లేవని భావించిన వందలాది మంది సామాన్య ప్రజలు తమ కష్టార్జితాన్ని, లక్షలాది రూపాయలను వెచ్చించి ఇక్కడ ప్లాట్లను కొనుగోలు చేశారు. తీరా ప్లాట్లు కొని, రిజిస్ట్రేషన్ల కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లేసరికి బాధితులకు కోలుకోలేని షాక్ తగిలింది. రెవెన్యూ అధికారుల నుంచి వచ్చిన అంతర్గత ఆదేశాల ప్రకారం సబ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు ఈ వెంచర్‌లోని ప్లాట్ల రిజిస్ట్రేషన్లను పూర్తిగా నిలిపివేశారు. దీనితో కొనుగోలుదారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

**డబ్బులు పోయె.. భూమి దక్కదాయె :**

తాము ఎంతో ఆశతో, భవిష్యత్తు అవసరాల కోసం కోట్లాది రూపాయల విలువైన భూములను కొనుగోలు చేశామని, ఇప్పుడు రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో తాము నట్టేట మునిగామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీవితాంతం కష్టపడి సంపాదించిన డబ్బును ఈ వెంచర్‌లో పెట్టాం. ఇప్పుడు అటు బిల్డర్ దగ్గర డబ్బులు లేవు, ఇటు




ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేయడం లేదు. మా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. అధికారుల నిర్లక్ష్యానికి మమ్మల్ని బలిచేస్తారా? ఒక బాధితుడి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటు చేతిలో డబ్బులు లేక, అటు కొన్న భూమిపై చట్టపరమైన హక్కు లభించక వందలాది కుటుంబాలు తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తున్నాయి.



**ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలి :**

ఏళ్ల తరబడి సాగులో, సాధారణ అమ్మకాల్లో ఉన్న భూములను అకస్మాత్తుగా ఇవాక్యూ ప్రాపర్టీలుగా చూపిస్తూ రిజిస్ట్రేషన్లు ఆపేయడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గతంలో రికార్డుల మార్పులో ఎక్కడ తప్పు జరిగిందో ఉన్నతాధికారులు లోతుగా విచారణ జరపాలి. వందలాది మంది బాధితుల పక్షాన నిలిచి, ఇప్పటికైనా రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు సానుకూలంగా స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ మెగా భూ వివాదానికి ఒక శాశ్వత పరిష్కారం చూపి, తమ ప్లాట్లకు క్లియరెన్స్ ఇవ్వాలని బాధితులు ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- కొనుగోలులో జాప్యం చేస్తే సహించేది లేదు
- రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కొంతం మాధవరెడ్డి

**తలకొండపల్లి,మే29 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి సకాలంలో ధాన్యం కొనకపోవడంతో కర్షకులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,సి.పి.ఐ పార్టీ సీనియర్ నాయకులు కొంతం మాధవరెడ్డి అన్నారు.శుక్రవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్, వెల్జాల్,జంగారెడ్డి పల్లి,మెదక్ పల్లి చంద్రధన గ్రామాలతో పాటు ధాన్యపు కొనుగోలు కేంద్రాలను రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కొంతం మాధవరెడ్డి రైతు సంఘం నాయకులతో కలిసి పర్యటించి రైతు సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టారు.మండలంలో కొనుగోలు కేంద్రాలు సందర్శించి కల్లాలలో నిలిచిన ధాన్యపుపై రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ...వరి ధాన్యం ఇప్పటికే 50 శాతం కల్లాలోనే ఉన్నాయని.అకాల వర్షాలకు రైతులు ఇబ్బందులు




పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వంపై వారు ధ్వజమెత్తారు.మరో వారం రోజుల్లో వర్షాకాలం రాబోతుందని ఇంకా ధాన్యం కొనుగోలు ఎప్పుడు పూర్తిచేస్తారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ధాన్యానికి సరిపడా హమాలీలను పెంచి,ధాన్యం కొనుగోలు జాప్యం చేయకుండా అన్నదాతలు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు.మిల్లర్లు తాలు,తరుగు పేరుతో 5శాతం కటింగ్ చేయడం దారుణమన్నారు.రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు కాంటా వేయగానే కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం లెక్కల్ని నమోదు చేసి రశీదు ఇవ్వాలన్నారు.రశీదు ఇవ్వకుంటే నిర్వాహకుల్ని తక్షణం తొలగించాలని,అధికారులపైనా చర్యలు



తీసుకోవాలన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు విమర్శలు మాని,తక్షణం రైతుల ధాన్యం కొనుగోలు చేసేలా తగిన చర్యలు తీసుకొని రైతుల ప్రయోజనాలు కాపాడాలన్నారు.వారం రోజుల్లో కొనుగోళ్ళు పూర్తి కాకుంటే రైతులతో కలిసి ఉద్యమిస్తామని మాధవరెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు (సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు) కొంతం మాధవ రెడ్డితో పాటు రైతు నాయకులు బి.రామచందర్,బి.విజయ్,టి.ప్రసాద్,కె.నరేందర్ రాంపూర్ చిన్నా హరి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ ద్వారా రైతులకు జీలుగు,జనుము విత్తనాల పంపిణీ

**తలకొండపల్లి,మే 29 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం వద్ద తలకొండపల్లి గ్రామ సర్పంచ్ వట్టెల శేఖర్ యాదవ్,ఏఎంసి డైరెక్టర్ అజీమ్ లతో కలిసి మండల వ్యవసాయ అధికారిని రేణుక చక్రవర్తి శుక్రవారం పచ్చి రొట్టె ఎరువుల విత్తనాలు( జీలుగు,జనుము) విత్తనాలు 50% సబ్సిడీలపై రైతులకు పంపిణీ చేశారు.

**జనుము విత్తనాల ధర వివరాలు:**

- క్వింటా పూర్తి ధర -- రూ.15,550/-
- ప్రభుత్వ సబ్సిడీ (50%) -- రూ.7,775/-
- రైతు చెల్లించవలసిన మొత్తం -- రూ.7,775/-
- 40 కిలోల బస్తా ధర -- రూ.3,110/-

**జీలుగు విత్తనాల ధర వివరాలు:**

- క్వింటా పూర్తి ధర -- రూ.16,350/-




- ప్రభుత్వ సబ్సిడీ (50%) -- రూ.8,175/-
- రైతు చెల్లించవలసిన మొత్తం -- రూ.8,175/- విత్తనాల ధరలను వెల్లడించారు.

ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని రేణుక చక్రవర్తిని మాట్లాడుతూ....అధికంగా రసాయన ఎరువుల వినియోగం వల్ల భూసారం తగ్గి పంట దిగుబడులు క్షీణిస్తున్నాయని తెలిపారు.దీనికి ప్రత్యామ్నాయంగా పచ్చిరొట్టె పంటలైన జనుము,జీలుగు సాగు చేయడం ద్వారా నేలలో సేంద్రియ పదార్థం పెరిగి భూసారం మెరుగుపడటంతో పాటు పంటల ఉత్పాదకత కూడా పెరుగుతుందని వివరించారు.పచ్చిరొట్టె ఎరువుల వాడకం వల్ల నేల గుల్లబారి వర్షపు నీరు భూమిలోకి సులభంగా ఇంకుతుందని,నేలలో సూక్ష్మజీవుల వృద్ధి జరిగి జీవరసాయనిక చర్యలు పెరగడంతో నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.అదేవిధంగా కలుపు మొక్కల పెరుగుదలను నియంత్రించడంలో కూడా ఇవి ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు.పచ్చిరొట్టె పంట పూత దశకు వచ్చిన తరువాత భూమిలో కలియదున్నడం ద్వారా అధిక పరిమాణంలో పోషకాలు నేలకు అందుతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనాథ్,లలిత,సుష్మిత,లబ్ధిదారులు, జైపాల్ రెడ్డి,రైతులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లిఅక్రమ మాదక ద్రవ్యాల విక్రయం, నిల్వ, రవాణా లేదా వినియోగంపై అవగాహనలి

- మోకిలా ఎస్సై సాయి కృష్ణ







**శంకర్పల్లి మే 29 (ప్రజా జ్యోతి):** పై అధికారుల ఆదేశా మేరకునే శుక్రవారం నాడు మొకిల పోలీస్ స్టేషన్ పరిధిలో ఈగల్ టీమ్ సమక్షంలో మాదక ద్రవ్యాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించామని మోకిలా పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయి కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నచిన్న వ్యాపార దుకాణాలు మరియు ఇతర ప్రజా ప్రదేశాలను సందర్శించి, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించబడింది. అలాగే అక్రమంగా మాదక ద్రవ్యాల విక్రయం, నిల్వ, రవాణా లేదా వినియోగం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని దుకాణదారులు మరియు ప్రజలకు సూచించబదూతన్నారు. ఈ కార్యక్రమంలో

## జూన్ 5 తరువాతే తెలంగాణకు నైరుతి రుతుపవనాలు

**హైద్రాబాద్ :** ఈసారి నైరుతి రుతుపవనాల ఆగమనం మరింత ఆలస్యం కానుంది. జూన్ 4, 5 తేదీల్లో కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని ఈ మేరకు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నెల 26న కేరళ తీరాన్ని తాకుతాయని వాతావరణ శాఖ ముందుగా అంచనా వేసినప్పటికీ దానికి భిన్నంగా రుతుపవనాల కదలికలు ఉన్నాయి. గతేడాది మే 24న కేరళ తీరాన్ని తాకిన నైరుతి రుతుపవనాలు అప్పటి అంచనా కంటే 8 రోజులు ముందే ప్రవేశించాయి. 2025లో మే 26న తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి.ఎల్?నినో ప్రభావంతో ఈ ఏడాది వానాకాలం కొంత ఆలస్యంగా ప్రారంభం కానుంది. ప్రస్తుతం వాతావరణ శాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం జూన్ ఐదో తేదీ తర్వాతే తెలంగాణను నైరుతి రుతుపవనాలు తాకుతాయని తెలుస్తోంది. భారతదేశ దక్షిణ ప్రాంతాన్ని ఈ నెల 25న తాకుతాయని వాతావరణ శాఖ తొలుత అంచనా వేసినా ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రుతుపవనాల కదలికల్లో వేగం అధికంగా తగ్గింది.శ్రీలంక వరకు వచ్చి-- ఇప్పటి వరకు హిందూ మహాసముద్రం, బంగాళాఖాతంలో విస్తరిస్తూ వచ్చిన పవనాలు శ్రీలంక సగం వరకు వచ్చి ఆగిపోయాయి. ఈ ఏడాది వానాకాలంలో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని ఇప్పటికే భారత వాతావరణ శాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే. సాధారణంగా అయితే మే నెల చివరికల్లా తెలంగాణ రాష్ట్రాన్ని రుతుపవనాలు చేరుకోవాల్సి ఉంది. కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో జూన్? 5వ తేదీ నుంచి 10వ తేదీ మధ్య రావొచ్చని అంచనా వేస్తున్నారు. దీంతో జులై, ఆగస్టు, సెప్టెంబరు నెలల వర్షాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

**సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు**

నైరుతి రుతుపవనాల ఆలస్యం అలా ఉండగా జూన్? నెలలో చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండీ అంచనా వేసింది. మధ్య, వాయువ్య, తూర్పు భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతాయని, కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా చాలా వరకు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ డైరెక్టర్? జనరల్? డాక్టర్? మృత్యుంజయ్ అన్నారు.

## నిమ్స్‌లో అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక వైద్య సేవలు

**రూ.50 వేల నుంచి రూ.80 వేల వరకు ఖర్చయ్యే పరీక్ష ఆరోగ్యశ్రీ కింద పేదలకు ఉచితం చేయనున్నారు.**

**హైద్రాబాద్ :** హైదరాబాద్?లోని ఇన్?స్టిట్యూట్? ఆఫ్? మెడికల్? సైన్సెస్? లో అత్యాధునిక వైద్య సేవల విస్తరణ వేగం అందుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. దిల్లీ ఎయిమ్స్? స్థాయిలో నిమ్స్? సేవలు అందించేలా చర్యలు తీసుకుంటోంది. సేవల ఆధునికీకరణతోపాటు పరిశోధనలకు పెద్దపేట వేయనున్నారు. రేవంత్?రెడ్డి సూచనలతో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్? రాజనర్సింహ తరచూ అధికారులతో సమీక్షిస్తూ నిమ్స్?కు ఆధునిక వసతులు కల్పించే దిశగా కృషి చేస్తున్నారు. గత రెండేళ్లలో ప్రభుత్వ బడ్జెట్?, సీఎస్?ఆర్? తదితర వనరుల ద్వారా సమకూరిన నిధుల్లో రూ.150 కోట్లకు పైగా వెచ్చించి ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేశారు.ఆధునిక క్యాన్సర్? చికిత్సలకు నిమ్స్? శ్రీకారం తాజాగా నెక్స్ట్? జనరేషన్? సీక్వెన్సింగ్? (ఎన్?జీఎస్?) సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. కొన్నాళ్ల క్రితమే చేపట్టిన ప్రయోగాత్మక పరీక్షలు ఇప్పుడు విజయవంతమవడంతో శుక్రవారం నుంచి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయి. మొదటి విడతలో వందల మంది రోగుల శాంపిళ్లను ఎన్?జీఎస్? మిషన్?పై విజయవంతంగా పరీక్షించారు. వారందరికీ ఆధునిక క్యాన్సర్? చికిత్సలు అందించనున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ అత్యాధునిక జన్యుపరీక్షను ప్రారంభించడం రాష్ట్రంలో ఇదే తొలిసారి. కార్పొరేట్? ఆసుపత్రుల్లో రూ.50 వేల నుంచి రూ.80 వేల వరకు ఖర్చయ్యే ఈ పరీక్షను ఆరోగ్యశ్రీ కింద పేదలకు ఉచితంగా చేయనున్నారు.అందరికీ ఒకే ఔషధం కాదు ఇంత వరకు ఒకే రకం క్యాన్సర్? సోకిన వారికి ఒకేరకం మెడిసన్? ఉండేది. కానీ అది కొంత మందికి పని చేయకపోవడంతో ఆ వ్యాధి మరింత ఎక్కువ అవుతుంది. దీనికి కారణం రోగుల్లో జన్యులోపం వేర్వేరుగా ఉండటమే. ఉదాహరణకు ఇద్దరు వ్యక్తులకు ఊపరితిత్తుల క్యాన్సర్? వస్తే వారిలో ఒకరికి ఈజీఎఫ్?ఆర్? జన్యువు మారితే, మరోకరిలో ఏఎల్?కే జన్యువు ఉండే అవకాశం ఉంది. ఈ తేడాను ఎన్?జీఎస్? పరీక్షతో తెలుసుకోవచ్చు. క్యాన్సర్?తో ఏ జన్యువు పాడైంది. ఏ జన్యువు ఎక్కువ మ్యుటేషన్?కు గురై క్యాన్సర్?కు కారణమైందో కచ్చితంగా గుర్తించవచ్చు. ఈ ఔషధంతో ఆ జన్యువుపైనే నేరుగా దాడి చేసే టార్గెటెడ్? థెరపీ, పర్సనలైజ్డ్? మందులను వైద్యులు సిఫార్సు చేయొచ్చు. ముఖ్యంగా స్టేజ్?-4 ఊపిరితిత్తులు, పెద్దపేగు, అండాశయ క్యాన్సర్లు, రొమ్ము, కీమోథెరపీ విఫలమైన వారికి ఎక్కువ ఉపయోగం ఉంటుందని డాక్టర్లు పేర్కొన్నారు.

**నిమ్స్?లో ఉచిత వైద్య పరీక్షలు**

అన్ని ఆశలు వదులుకునే నాలుగో దశ క్యాన్సర్లలో ఉన్న ప్రస్తుతం ఇమ్యునోథెరపీ పెద్దది. శరీరంలోని వ్యాధి నిరోధక టి-కణాలు ప్రేరేపించి క్యాన్సర్?ను నియంత్రించేందుకు ఈ మందులు పనిచేస్తాయి. రూ.లక్షల విలువైన మందులు పనిచేస్తాయో లేదో తెలుసుకోకుండా గుడ్డిగా సిఫార్సు చేస్తే పెషేంట్?కి నష్టం కలగవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్?జీఎస్? పరీక్ష కీలకం. క్యాన్సర్? కాదు నివ్యాధికి చికిత్సేర్ధారణ పరీక్షలు సైతం అత్యంత ఖరీదైనవే. చికిత్సలో భాగంగా ఇచ్చే రకరకాల మందులు శరీరాన్ని పాడుచేస్తోంది. గతంలో మ్యుటేషన్లకు అనుగుణంగా చికిత్స అందిస్తున్నారు. అయితే మ్యూటేషన్ల నిర్ధారణ చేసే పరీక్షలు ఖరీదు వేల రూపాయలు ఉంటుంది. అలాంటిది ఇటీవల ఖరీదైన వైద్య పరీక్షలను తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఉచితంగా నిమ్స్? అందిస్తోంది.

## ట్రావెల్స్ మినీ బస్సును ఢీకొట్టిన కంకర లారీ

**హైదరాబాద్:** సరూర్‌నగర్ సాయిబాబా టెంపుల్ సమీపంలోని మెయిన్ రోడ్డుపై శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. దిల్‌సుఖ్‌నగర్ నుంచి చైతన్యపురి వైపు యూ-టర్న్ తీసుకుంటున్న ట్రావెల్స్ మినీ బస్సును వెనుక నుంచి వేగంగా వచ్చిన కంకర లోడ్ టిప్పర్ లారీ ఢీకొట్టింది.లారీ ఢీకొట్టిన తీవ్రతకు బస్సు అదుపుతప్పి ట్రాఫిక్ బాక్స్‌పైకి ఎక్కి నిలిచిపోయింది. ప్రమాద సమయంలో బస్సులో ప్రయాణికులు లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే బస్సు మధ్య భాగం పూర్తిగా దెబ్బతింది.సమాచారం అందుకున్న సరూర్‌నగర్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని టిప్పర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ప్రమాదం కారణంగా కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలగగా, ట్రాఫిక్ పోలీసులు జేసీబీ సహాయంతో బస్సును రోడ్డుపై నుంచి తొలగించి ట్రాఫిక్‌ను సాధారణ స్థితికి తీసుకువచ్చారు.

## కారు షెడ్ లో అగ్ని ప్రమాదం

**కుత్బుల్లాపూర్** జీడిమెట్ల సుభాష్ నగర్ పైప్ లైన్ రోడ్ లో అగ్ని ప్రమాదం జరిగింది. ఒక కార్ మెకానిక్ షెడ్ లో మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసారు. షెడ్డు లో ఉన్న కారు పూర్తిగా దగ్గం అయింది. ఎలాంటి ప్రాణ నష్టం తిరగలేదు. పూర్తిగా మంటలను అదుపు చేశారు..

## శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సు

**హుస్నాబాద్** శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ లో మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ రాసారు. తెలంగాణలో ప్రత్యేకించి ఉత్తర తెలంగాణ జిల్లాలలో సింగరేణి కాలరీస్ ద్వారా బొగ్గు తవ్వకం కార్యకలాపాలు బలంగా ఉన్నాయి. దేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా అర్హత కలిగిన మైనింగ్ ఇంజనీర్లకు డిమాండ్ పెరుగుతోందిఅయితే,ముఖ్యంగా ప్రభుత్వ సంస్థలలో బి.టెక్ మైనింగ్ ఇంజనీరింగ్ చదవడానికి అవకాశాలు చాలా పరిమితంగా ఉన్నాయి. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన చాలా మంది విద్యార్థులు, ఆసక్తి మరియు సామర్థ్యం ఉన్నప్పటికీ, ప్రైవేట్ కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలలో అధిక ఫీజుల కారణంగా ఈ కోర్సును చదవలేకపోతున్నారు.

# రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం..

## కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి.



**శంకర్ పల్లి : మే 29( ప్రజా జ్యోతి ):** రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శంకర్ పల్లి మండలం ప్రొద్దటూరు గ్రామ శివారులోని ప్రగతి రిసార్ట్స్ లో గత రెండు రోజులుగా జరిగిన పండిత్ దీన్ దయాల్ జిల్లా శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాష్ట్రాల్లో మోడీ ప్రభంజనం నడుస్తుందని, దీన్ని ఎవరు ఆపలేరని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ పార్టీ పాలన ఇష్టానుసారంగా నడిపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలలో మహిళలకు ఇచ్చిన ఫ్రీ బస్సు తప్ప ఏ హామీని నెరవేర్చారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ఎటువంటి ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఏ పార్టీ పొత్తు పెట్టుకున్న తెలంగాణ ప్రజలు సహించబోరని, ప్రతి ఒక్కరు బిజెపి పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్క పథకాన్ని కూడా ముందుకు సాగించడం లేదని, గ్రామ పంచాయతీల అభివృద్ధి, పార్టీల అభివృద్ధి, మహిళా పొదుపు సంఘాలకు రుణాలు, ఇందిరమ్మ ఇల్లాలు కూడా కేంద్రం వాటా ఉందని వివరించారు. రాష్ట్రంలో బిజెపి పార్టీ ఎదుగుదలని ఓర్వలేక కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు ఒక్కటై బిజెపి పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని ఎద్దేవా చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బిజెపి పార్టీ తరఫున పోరాడి తెలంగాణ రాష్ట్రంకు ఎన్నో కోట్ల నిధులను తీసుకువచ్చి అభివృద్ధి లో భాగస్వామ్యం కావడం జరుగుతుందని అన్నారు. ఎక్కడా లేనివిధంగా రంగారెడ్డి జిల్లా లోని శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామానికి రైల్వే కోచ్ ఫ్యాక్టరీని తీసుకువచ్చి దేశవ్యాప్తంగా పేరుని తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షుడు రాంభూపాల్ గౌడ్ వివిధ మండలాల అధ్యక్షులు మున్సిపల్ అధ్యక్షులు రాష్ట్ర జిల్లా మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట జనుము విత్తనాలు సబ్సిడీపై పంపిణీ

- రైతులు రసాయనాలతో కూడిన ఎరువులను వాడొద్దు
- ఇబ్రహీంపట్నం ఏఎంసి చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి
- పచ్చిరొట్ట ఎరువులతో రైతులకు మంచు లాభాలు
- ఉప్పరగూడ పిఎసిఎస్ చైర్మన్ ఏదుల్ల పాండురంగారెడ్డి




**ఇబ్రహీంపట్నం మే 29 ప్రజాజ్యోతి:** ఉప్పరిగూడ వ్యవసాయ సహకార సంఘం బ్యాంకు ఆధ్వర్యంలో పచ్చిరొట్ట విత్తనాలు, జనుము విత్తనాలు సబ్సిడీ పై, ఎఎంసి చైర్మన్, పిఎసిఎస్ చైర్మన్ కలిసి పంపిణీ చేయడం జరిగింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని ఉప్పరగూడ వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఏదుల పాండురంగ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, రైతులకు లాభదాయకమై పచ్చిరొట్ట విత్తనాలు, జనుము విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేయడం జరిగింది. జనుము విత్తనాల క్వింటా పూర్తి ధర: రూ. 15,550/- క్వింటా సబ్సిడీ: 50% రూ.7,775/-రైతులకు లభిస్తుందని, సబ్సిడీ పోను 40 కిలోల బస్తాకు రైతులు రూ. 3110/-. చెల్లించి కొనుగోలు చేయవచ్చు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ గురునాథ్ రెడ్డి మాట్లాడుతూ... రైతులు తమ పంట పొలాలలో అధికంగా రసాయన ఎరువులు వాడటం వల్ల భూసారం తగ్గి, దిగుబడులు క్షీణిస్తున్నాయి. ఫలితంగా రైతులకు పెట్టుబడి ఖర్చులు అధికమవుతున్నాయి. ఈ సమస్యను అధిగమించడానికి ప్రత్యామ్నాయంగా పచ్చిరొట్ట జనుము, జీలుగు విత్తనాల ఎరువులను సాగు చేసి, భూసారాన్ని, పంట దిగుబడులను పెంచుకోవచ్చు అని, రసాయనాలతో కూడిన ఎరువులను వాడవద్దని రైతులకు తెలిపారు..

పిఎసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ... పచ్చిరొట్ట ఎరువుల వల్ల భూమి గుల్లబారి, వర్షపు నీరు భూమిలోకి బాగా ఇంకుతుంది. నేలలో సేంద్రియ పదార్థం చేరడంతో సూక్ష్మజీవులు వృద్ధి చెంది, జీవ రసాయనిక చర్యల ద్వారా నేల సారం, ఉత్పాదకత సామర్థ్యం పెరుగుతాయి. అలాగే ఇది కలుపు మొక్కలు పెరగకుండా నివారిస్తుందని, దీంతో రైతులకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు.

ఏడిఏ సుజాత మాట్లాడుతూ... పచ్చిరొట్ట ఎరువుల పంట పూత దశకు రాగానే నేలలో కలియదున్నడం ద్వారా అధిక పరిమాణంలో నేలకు పోషకాలు అందుతాయి. మంచాల సొసైటీలో జీలుగా విత్తనాలు సైతం సబ్సిడీలో అందుబాటులో ఉన్నాయని, రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ సుజాతా, డివిజన్ వ్యవసాయ అధికారులు, ఎంఏఓ విద్యాధరి, రవీనాథ్, వెంకటేష్, ఏఈఓ శ్రావణ్ కుమార్, సృజన. ఉప్పరిగూడ సెక్రటరీ గణేష్, రైతులు కొండ్రు సుదర్శన్, మెట్టు,అశోక్ రెడ్డి,,జడల ప్రభాకర్ రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

# వర్షాలు కురుస్తున్నా తగ్గని భానుడి ప్రతాపం



**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. అయితే ఒకవైపు అకాల వర్షాల కారణంగా వడదెబ్బ మరణాలు చాలా వరకు తగ్గడం ఊరట కలిగిస్తోంది. వర్షాలు కురుస్తున్నప్పటికీ, మరోవైపు భానుడి ప్రతాపంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నేడు (శుక్రవారం), శనివారాల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. శుక్రవారం నాడు ఆదిలాబాద్, మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వడగాల్పుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. శనివారం నాడు ఈ జిల్లాలతో పాటు నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లోనూ వడగాలులు తీవ్రంగా వీస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది.తీవ్రమైన ఎండల సమయంలోనే రాష్ట్రంలో వర్ష సూచన ఉంది. శుక్ర, శనివారాల్లో ఉత్తర తెలంగాణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. దీంతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. వచ్చే నెల మూడో తేదీ వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. ఇదే సమయంలో నైరుతి రుతుపవనాల్లో కదలికలు ప్రారంభమయ్యాయని, బంగాళాఖాతంలో ఇవి పైకి కదిలేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని ఎఓఆ వెల్లడించింది.

**46 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు.. వడదెబ్బకు ఏడుగురు మృతి**

గురువారం తెలంగాణ వ్యాప్తంగా రికార్డు స్థాయిలో ఎండలు దంచికొట్టాయి. బుధవారం వాతావరణం కొంత చల్లగా అయినట్లు అనిపించినా, గురువారం నాటికి పరిస్థితి పూర్తిగా మారిపోయింది. దాదాపు 12 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల సెల్సియస్‌ను దాటేశాయి. అత్యధికంగా మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో 46.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదుకాగా, నిర్మల్, పెద్దపల్లి, వరంగల్, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, సూర్యాపేట జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కాగా, రాష్ట్రంలో పెరిగిన ఈ వడదెబ్బ కారణంగా గురువారం ఒక్కరోజే 7 మంది ప్రాణాలు కోల్పోయారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ముగ్గురు చనిపోగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నలుగురు వడదెబ్బకు గురై మృతి చెందారు.

**వడగాల్పుల తీవ్రత.. 79 మండలాల్లో హెచ్చరికలు**

ఆంధ్రప్రదేశ్‌లో ఎండల తీవ్రత ఆందోళనకరంగా మారుతోంది. శుక్రవారం నాడు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 79 మండలాల్లో తీవ్రమైన వడగాలులు, మరో 152 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ముఖ్యంగా విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, ఏలూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45 నుంచి 46 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదవుతాయని అధికారులు తెలిపారు. అలాగే శ్రీకాకుళం, విశాఖపట్నం, అనకాపల్లి, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, మార్కాపురం జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 43 నుంచి 45 డిగ్రీల వరకు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

**ద్రోణి ప్రభావంతో పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు**

ప్రస్తుతం జార్ఖండ్ నుంచి ఒడిశా మీదుగా ఉత్తరాంధ్ర వరకు ఒక ద్రోణి విస్తరించి ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో ఎండలతో పాటు అకాల వర్షాలు కూడా కురిసే అవకాశం ఉంది. మే 29 నాడు మార్కాపురం, ప్రకాశం, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. వీటితో పాటు రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లోనూ అక్కడక్కడా తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.

## రిలయన్స్ ఫౌండేషన్ సేవ.. కోట్లాది జీవితాల్లో మార్పు!



నీతా అంబానీ సారథ్యంలోని రిలయన్స్ ఫౌండేషన్ 2025-26 ఆర్థిక సంవత్సరంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (జూ=) ఖర్చులను గణనీయంగా పెంచింది. సామజిక కార్యక్రమాల కోసం ఏకంగా రూ.2248 కోట్లు ఖర్చు చేసింది. ఇది గత సంవత్సరం (రూ.2156 కోట్లు)తో పోలిస్తే సుమారు రూ.100 కోట్లు ఎక్కువ. కోవిడ్ తర్వాత కాలం నుంచి ఇప్పటివరకు రిలయన్స్ ఫౌండేషన్ మొత్తం సీఎస్ఆర్ ఖర్చు రూ.9,500 కోట్లు దాటింది. ఈ భారీ పెట్టుబడుల ద్వారా దేశవ్యాప్తంగా సుమారు 9.7 కోట్ల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రయోజనం చేకూరింది. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామీణ జీవనంలో వచ్చిన మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఉదాహరణకు.. గ్రామీణ ప్రాంతాల్లోని ఒక డెయిరీ రైతు ఆదాయం గణనీయంగా పెరిగి రెండింతలయింది. అంతే కాకుండా.. విద్యార్థుల భవిష్యత్ కోసం స్కాలర్‌షిప్ సదుపాయాలను అందిస్తున్నారు. 2020-21లో ప్రారంభమైన రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్ కార్యక్రమం ప్రతి సంవత్సరం సుమారు 5,100 మంది విద్యార్థులకు ఉపయోగపడుతోంది. వీరిలో చాలామంది మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందారు. వారి కుటుంబాల ఆర్థిక స్థితిలో పురోగతికి సహాయపడుతున్నారు.



# అయిదుగురు హీరోయిన్లతో సినిమా?

గమ్యం, వేదం, కృష్ణంవందే జగద్గురుమ్, కంచె వంటి గొప్ప సినిమాలను తెరకెక్కించి అభిరుచి గల దర్శకుడిగా కితాబులందుకున్నారు దర్శకుడు క్రిష్ జాగర్లమూడి. సందేశాత్మక కథలకు వాణిజ్యఅంశాలను జోడించి జనరంజక చిత్రాలను అందించడం క్రిష్ ప్రత్యేకత. అయితే.. గత కొన్నేళ్లుగా క్రిష్ కెరీర్ సరైన ట్రాక్‌లో లేదు. ఎన్టీయార్ కథానాయకుడు, మహానాయకుడు, కొండపొలం, ఘాటీ చిత్రాల ఫలితాలు ఆయన కెరీర్‌పై తీవ్రమైన ప్రభావాన్నే చూపాయి. అందుకే.. గత వైభవాన్ని దక్కించుకునేందుకు ఈ సారి పకడ్బందీ వ్యూహంతో ముందుకెళు_న్నారట క్రిష్.

ఈ సారి కాస్టింగ్‌పై కాకుండా కథపైనే ఎక్కువ శ్రద్ధపెట్టి, ఓ విభిన్నమైన కాన్సెప్ట్‌ని ప్రేక్షకులకు అందించే ప్రయత్నాల్లో ఆయన బిజీగా ఉన్నారట. అయిదుగురు అమ్మాయిల నేపథ్యంతో కూడిన ఓ కథను ఆయన ప్రస్తుతం తెరకెక్కిస్తున్నట్టు తెలిసింది. ఈ అయిదు ప్రధాన భూమికలకు అయిదుగురు యంగ్ హీరోయిన్లను ఎంపిక చేసినట్టు వినికిడి. ఇప్పటికే ఎలాంటి హడావిడి లేకుండా చిత్రీకరణ కూడా మొదలైంది. క్రిష్ గత చిత్రాల మాదిరిగానే ఆలోచింపజేసే కథ, కథనాలతో ఈ సినిమా ఉంటుందట. ఫస్ట్‌ఫ్రేమ్ ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై రాజీవ్‌రెడ్డి, జాగర్లమూడి సాయిబాబు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



# పెద్ది మేకర్స్ అలర్ట్.. ఆ ఇద్దరిపై పోలీసులకు ఫిర్యాదు..!

రామ్ చరణ్ పెద్ది మేకర్స్ రిలీజ్‌కు ముందు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇప్పటికే మూవీ పైరసీ, లీక్ విషయంలో మద్రాస్ హైకోర్ట్‌ను ఆశ్రయించగా.. వీరికి అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సినిమాకు సంబంధించిన సన్నివేశాలు, పాటలు ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేయడం, ప్రసారం చేయడం, కాపీ చేయడాన్ని నిరోధిస్తూ న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. దీంతో ముందస్తు లీక్‌లు కాకుండా చర్యలకు మార్గం సుగమమైంది. తాజాగా పెద్దిపై అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చర్యలకు దిగింది. ఈ సినిమాపై కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలతో ఇద్దరిపై కేసు నమోదైనట్లు తెలుస్తోంది. గుంటూరు, హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు యువకులు కావాలనే నెగెటివ్ ప్రచారం చేస్తున్నట్లు పెద్ది టీమ్ దృష్టికి వచ్చింది. దీంతో పోలీసులకు మేకర్స్ ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు సోషల్ మీడియా కార్యకలాపాలపై పెద్ది మూవీ టీమ్ కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. బుచ్చిబాబు డైరెక్షన్‌లో వస్తోన్న పెద్ది మూవీ జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది.



# ఈ అభిమానం ఇలాగే ఉండాలి

శ్రద్ధాకపూర్ కొత్త రికార్డును నమోదు చేసింది. మే 2026 లెక్కల ప్రకారం ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధిక ఫాలోవర్లు కలిగిన కథానాయికగా ఆమె అవతరించింది. తాజాగా బయటకొచ్చిన అత్యధిక ఫాలోవర్లు కలిగిన టాప్ హీరోయిన్ల అధికారిక ఇన్‌స్టా జాబితాలో, మిగతా స్టార్ హీరోయిన్లందరినీ వెనక్కి నెట్టి, ఏకంగా 93 మిలియన్లు అనగా, 9కోట్ల 3లక్షల ఫాలోవర్లతో టాప్‌లో నిలిచింది శ్రద్ధాకపూర్. ఈ పోటీలో శ్రద్ధాకు.. ప్రియాంక చోప్రా గట్టి పోటీనే ఇచ్చింది. 92 మిలియన్ల ఫాలోవర్లతో ఆమె రెండో స్థానంలో నిలవడం విశేషం. ఈ విజయంపై ఇన్‌స్టా ద్వారా శ్రద్ధా ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. 'మీ అభిమానమే నాకు కొండంత బలం. ఈ అభిమానం కలకాలం ఇలాగే ఉండాలి' అని పేర్కొన్నది. ఎప్పటికప్పుడు మారే ఈ నంబర్ల రేస్‌లో ఈసారి మాత్రం శ్రద్ధా కపూర్ నంబర్‌వన్ అనిపించుకుంది. వచ్చే ఏడాది ఈ స్థానంలో మరో హీరోయిన్ ఉండొచ్చు.



# విజయ్ దేవరకొండ బాలీవుడ్ చిత్రం?

పాన్ ఇండియా సినిమాల ద్వారా దేశవ్యాప్తంగా ప్రేక్షకులకు సుపరిచితుడయ్యారు అగ్రహీరో విజయ్ దేవరకొండ. తాజా సమాచారం ప్రకారం ఆయన తొలి హిందీ స్ట్రెయిట్ చిత్రానికి సన్నాహాలు జరుగుతున్నట్లు తెలిసింది. వైవిధ్య చిత్రాల దర్శకుడు విక్రమ్ కె కుమార్ డైరెక్షన్‌లో విజయ్ దేవరకొండ ఓ చిత్రాన్ని చేయబోతున్నారని గతకొంతకాలంగా వార్తలొస్తున్నాయి. యూవీ క్రియేషన్స్ ఈ సినిమా నిర్మాణం చేపట్టనుందని ప్రచారం జరిగింది. తాజా పరిణామాల నేపథ్యంలో ఈ చిత్రాన్ని బాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మ్యాడ్‌డాక్ ఫిల్మ్స్ తెరకెక్కించనుందని సమాచారం. ఇటీవల ముంబయిలోని ఆ సినిమా ఆఫీసులో విజయ్ దేవరకొండ, విక్రమ్ కె కుమార్ ఇద్దరూ కనిపించడంతో ఈ వార్తలకు మరింతగా బలం చేకూరినట్లయింది. ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ జరుగుతున్నదని, ఓ యూనివర్సల్ కాన్సెప్ట్‌తో దర్శకుడు విక్రమ్ కె కుమార్ ఈ చిత్రాన్ని రూపొందించబోతున్నారని సమాచారం. అయితే ఈ విషయంలో స్పష్టత రావాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. ప్రస్తుతం విజయ్ దేవరకొండ 'రణబాలి' 'రౌడీ జనార్ధన' చిత్రాల షూటింగ్స్‌లో బిజీగా ఉన్నారు. ఈ ఏడాదిలోనే ఇవి ప్రేక్షకుల ముందుకురానున్నాయి.

# ఈ ప్రేమకథ 'రోమాంచకం'



అర్జున్ రెడ్డి, కబీర్‌సింగ్, యానిమల్ వంటి పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్స్‌ను అందించిన నిర్మాణ సంస్థ భద్రకాళీ పిక్చర్స్ తెరకెక్కిస్తున్న తాజా తెలుగు చిత్రానికి 'రోమాంచకం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. అగ్ర దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సమర్పకుడిగా వ్యవహరిస్తున్న ఈ చిత్రాన్ని ఆయన సోదరుడు ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు. సుమంత్ ప్రభాస్, అనంతిక సనీల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ సినిమా ద్వారా వేణుగోపాల్ రెడ్డి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. శుక్రవారం ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను విడుదల చేశారు. యూత్‌ఫుల్ అండ్ పాయొటిక్ ఫీల్‌తో పోస్టర్ ఆకట్టుకునేలా ఉంది. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ అనే ట్యాగ్‌లైన్ కథపై ఆసక్తినిరేకెత్తిస్తున్నది. నవ్యత కలబోసిన ప్రేమకథా చిత్రమిదని, త్వరలో మరిన్ని అప్‌డేట్స్ అందిస్తామని మేకర్స్ తెలిపారు. ఉపేంద్ర లిమయె, వెంకటేష్ కాకుమాను, నరేంద్ర రవి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: వాసుకి వైభవ్, సమర్పణ: సందీప్‌రెడ్డి వంగా, నిర్మాత: ప్రణయ్ రెడ్డి వంగా, రచన-దర్శకత్వం: వేణుగోపాల్ రెడ్డి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com